

**నేటి ప్రజా పోరాటాలకు స్ఫూర్తి.. దొడ్డి కొమురయ్య: కేసీఆర్**


Yuvatharam Telugu Daily RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027 తెలుగు దినపత్రిక



**విలేఖరులు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్


9989924749

7013007309



ప్రచురణ : కర్నూలు, అనంతపురం సంపుటి : 03 సంచిక : 246, పేజీలు : 08, వెల రూ. 4 రూ/ శనివారం 04- 04 - 2026


## న్యూక్లియర్ వెపన్ వాడితే మ్యాప్‌లో మీ దేశమే ఉండదు



- డ్రాగన్ కంట్రీ చైనా చేసిన కామెంట్స్ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసాయి.
- పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతల వేళ.. ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి చైనా గట్టి హెచ్చరిక జారీ చేసింది.

డ్రాగన్ కంట్రీ చైనా చేసిన కామెంట్స్ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసాయి. పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతల వేళ.. ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి మిగతా 2లో

## ‘రోజూ మాట్లాడొద్దు.. రోజుకో మాటొద్దు, ఇదేమీ షో కాదు’



- “ఇది వాళ్ల నిర్ణయం, ఇప్పుడనుకుని ఉపయోగం లేదు”
- ఇరాన్ యుద్ధం విషయంలో సీరియస్ అప్రోచ్ అవసరమని, అది రోజుకొకలా మారకూడదని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయల్ మేక్రాన్ అన్నారు.

ఇరాన్ యుద్ధం విషయంలో సీరియస్ అప్రోచ్ అవసరమని, అది రోజుకొకలా మారకూడదని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయల్ మేక్రాన్ అన్నారు. సంక్షోభంపై అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ పరస్పర విరుద్ధమైన వ్యాఖ్యలు చేయడాన్ని ఉద్దేశించి మేక్రాన్ ఈ సూచన చేశారు. మిగతా 2లో

## పునర్నిర్మాణానికి నడుం బిగించండి



- ఇస్లామిక్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సందేశం
- అమెరికా- ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

టెహ్రాన్ : అమెరికా- ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల కారణంగా దెబ్బతిన్న మిగతా 2లో

## పార్లమెంట్‌లో మా గొంతు నొక్కారు



- మాపై వివక్ష చూపారు: ఉపరాష్ట్రపతికి వైసీపీ ఎంపీల ఫిర్యాదు
- అమరావతి చట్టబద్ధత బిల్లు కు పార్లమెంట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. అయితే ఉభయసభల్లోనూ ఈ బిల్లుపై చర్చించేందుకు తగిన సమయంలో ఇవ్వలేదని వైసీపీ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
- అమరావతి బిల్లుపై తమకు తగినంత సమయం ఇవ్వలేదని పేర్కొన్నారు.
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి రాజ్యసభలో ఏడుగురు ఎంపీలుంటే 5 నిమిషాలే ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.

అమరావతి చట్టబద్ధత బిల్లు కు పార్లమెంట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. మిగతా 2లో

## దేశం మొత్తానిది ఒక దారి..


# వైసీపీది మరో దారి

- ★భగవంతుడు రెండు అవకాశాలిచ్చారు...
- ★ప్రపంచంలో సింగపూర్‌పై అవినీతి ఆరోపణలు జగన్ తప్ప ఎవరూ చేయడంలేదని సీఎం చంద్రబాబు అన్నారు.
- ★అమరావతి చట్ట బద్ధత జరిగిన వేళ పార్లమెంట్‌లో వైసీపీ అనుసరించిన తీరు, మావిగన్ అంటూ కొత్త ప్రతిపాదనలతో కలకలం రేపిన విధానంపై ఆయన మండిపడ్డారు.
- ★గుంటూరు జిల్లా అమరావతి నుంచి సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాజధాని కట్టడమంటే నాలుగు ఆఫీసులు కాదన్నారు.
- ★నవ నగరాలు అభివృద్ధి చెందేలా అమరావతికి రూపకల్పన చేశామని చెప్పారు.
- ★పార్లమెంట్ నుంచి మట్టిని, పవిత్ర జలాలను ప్రధాని మోడీ తీసుకొచ్చి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.
- ★పార్లమెంట్ మొత్తం అండగా నిలిచిందని తెలిపారు.
- ★అమరావతిని అడ్డుకునే ప్రయత్నంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నో అరాచకాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ★కనీసం అమరావతి పేరును కూడా ఎత్తనివ్వకుండా దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

**జగన్ తప్ప ఇంకెవరూ లేరు**

**వాళ్లు నాశనం చేస్తే.. మేము శాసనం చేశాం**

**తెలంగాణకు నేనెప్పుడూ వ్యతిరేకం కాదు..**



శివరామకృష్ణన్ కమిటీ నివేదిక ఆధారంగా గుంటూరు - విజయవాడ మధ్య రాజధాని ఉంటే బాగుంటుందని అందరూ అన్నారని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రం మధ్యలో ఉన్న ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ ప్రాంతానికి రాజకీయ, సాంస్కృతిక ప్రాధాన్యం ఉందన్నారు. సమృద్ధిగా నీరు, సారవంతమైన భూములు ఉన్నాయని చంద్రబాబు వివరించారు.

ప్రపంచంలో సింగపూర్‌పై అవినీతి ఆరోపణలు జగన్ తప్ప ఎవరూ చేయడంలేదని సీఎం చంద్రబాబు అన్నారు. అమ రావతి చట్ట బద్ధత జరిగిన వేళ పార్లమెంట్‌లో వైసీపీ అనుసరించిన తీరు, మావిగన్ అంటూ కొత్త ప్రతిపాదనలతో కలకలం రేపిన విధానంపై ఆయన మండిపడ్డారు. గుంటూరు జిల్లా మిగతా 2లో

### చంద్రబాబు పోరాట ఫలితమే

## అమరావతికి చట్టబద్ధత



- రాజధాని అమరావతికి చట్టబద్ధత లభించడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక మైలురాయి అని బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కొనియాడారు.
- ఈ విజయం వెనుక వేలాది మంది రైతుల త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని గుర్తు చేశారు.
- దేశంలో ఏ రాజధానికి లేని విధంగా పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతుతో అమరావతికి గుర్తింపు రావడం గొప్ప విషయమని ఆయన అన్నారు

రాజధాని అమరావతికి చట్టబద్ధత లభించడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక మైలురాయి అని బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కొనియాడారు. ఈ విజయం వెనుక వేలాది మంది రైతుల త్యాగాలు, మిగతా 2లో

### గత ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా

## ఇప్పుడూ ప్రవర్తిస్తామంటే ఊరుకునేది లేదు

**ఇరిగేషన్ అధికారులు ఇకనైనా తీరు మార్చుకోవాలి**

- ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ అధికారుల తీరుపై మంత్రి నిమ్మల రామానాయుడు సీరియస్ అయ్యారు.
- విధి నిర్వహణలో అలసత్వంపై మంత్రి ఆగ్రహించారు.
- నియోజకవర్గాల వారీగా కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత పనుల అంచనాల తయారీపై అధికారులతో మంత్రి నిమ్మల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ అధికారుల తీరుపై మంత్రి నిమ్మల రామానాయుడు సీరియస్ అయ్యారు. విధి నిర్వహణలో అలసత్వంపై మంత్రి ఆగ్రహించారు. నియోజకవర్గాల వారీగా కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత పనుల అంచనాల తయారీపై మిగతా 2లో

### దేశ ప్రతిష్టను దెబ్బతీయడానికి కాంగ్రెస్, వామపక్షాల కుట్రలు



టీమిండియా స్టార్ బ్యాటర్, కేరళ ఆటగాడు సంజూ శాంసన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు.

ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో శాంసన్ కనబరిచిన అద్భుతమైన ఆటతీరును ఆయన కొనియాడారు.

టీమిండియా స్టార్ బ్యాటర్, కేరళ ఆటగాడు సంజూ శాంసన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఇటీవల ముగిసిన మిగతా 2లో

### రాజధాని విషయంలో

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీది స్పష్టమైన వైఖరి

**వైఎస్సార్సీపీ కీలక నేతలతో శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి టెలికాన్ఫరెన్స్**

- వైఎస్సార్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు మరియు ముఖ్య నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.
- రాష్ట్ర రాజకీయ, పార్టీ వ్యవస్థాపక అంశాలు, ప్రజా సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై కీలక దిశానిర్దేశం చేశారు.



వైఎస్సార్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు మిగతా 2లో

## అమరావతిపై చంద్రబాబు మాట తప్పారు



- కులాల కుంపట్లు రాజేస్తున్న చంద్రబాబే పెద్ద సైకో
- వైయస్ జగన్ గురించి నోటికొచ్చినట్టు వాగితే సహించేది లేదు
- చంద్రబాబు ప్రోద్భలంతోనే రాజ్యసభలో రేణుకా చౌదరి కమరావతి వ్యాఖ్యలు
- కాబట్టే ఇంతవరకు ఆమె మాటలను కూటమి నాయకులు ఖండించలేదు

రాజధానిపై చంద్రబాబు మాట మారుస్తున్నారని వైసీపీ నేత శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

- రూ.915 కోట్ల విలువైన 9 కొత్త ప్రాజెక్టులకు మంత్రి దుర్గేష్ ప్రతిపాదనలు సమర్పణ.. పెండింగ్ లో ఉన్న 6 సాంస్కృతిక ప్రాజెక్టులపై కీలక చర్చలు.. ఆమోదానికి కేంద్ర మంత్రి హామీ
- తెలుగు సంస్కృతికి,నాటక రంగానికి జాతీయ గుర్తింపు!.. రాజమండ్రిలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, అమరావతిలో పర్యాటక భవన్ ఏర్పాటుకు కేంద్రం సుముఖత
- అమరావతిలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ,అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటుకు విజ్ఞప్తి
- విశాఖలో లలిత కళా అకాడమీ ప్రాంతీయ కేంద్రం, ఏపీలో సాహిత్య అకాడమీ ప్రాంతీయ కేంద్రం, ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ బ్రాంచ్ ఏర్పాటుకు అభ్యర్థన.. సానుకూలంగా స్పందన..సాంస్కృతిక పునర్జీవానికి ముందడుగు.. అకాడమీల ఏర్పాటుతో ఏపీ కళాకారులకు అంతర్జాతీయ వేదిక

### అంతర్జాతీయ పర్యాటక హబ్‌గా

## మారుతున్న ఆంధ్రప్రదేశ్!”

**అమరావతిలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ**

**అంతర్జాతీయ డెస్టినేషన్లుగా తిరుపతి,విశాఖపట్నం**

**‘మూడు ముక్కలాట’కు పార్లమెంట్ సాక్షిగా చరమగీతమాడాం**



అమరావతికి పార్లమెంట్ చట్టబద్ధత కల్పించడంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షంఐదేళ్ల చీకటి పాలన అంతమైంది.. అమరావతికి పట్టిన గ్రహణం వీడింది:మంత్రి కందుల దుర్గేష్ జగన్ ‘మూడు ముక్కలాట’కు పార్లమెంట్ సాక్షిగా చరమగీతం పాడాం:మంత్రి కందుల దుర్గేష్ అమరావతి రైతులు, మహిళల 1600 రోజుల పోరాటానికి దక్కిన చారిత్రాత్మక గౌరవం ఇది:మంత్రి కందుల దుర్గేష్ జగన్ విధ్వంసం చేస్తే.. మిగతా 2లో

## వాళ్లు మాకు నీతులు చెబుతారా..?



- వ్యక్తులు శాశ్వతం కాదు.. వ్యవస్థలు ముఖ్యం
- అమరావతిలో అధిక వ్యయం చేస్తున్నారని వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి బుధవారం లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు.
- రుషికొండ ప్యాలట?సకు రూ.500 కోట్లు ఖర్చుపెట్టారు.. ఎన్‌జీటీ మాపై మరో రూ.200 కోట్లు ఫైన్ వేసింది.

అమరావతిలో అధిక వ్యయం చేస్తున్నారని వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి బుధవారం లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై మిగతా 2లో

# శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సింహాచలం.

సింహగిరిపై 'అప్పన్న' అల్లరి..

భక్తుల మధ్య 'ఉంగరాల వేట' వినోదం!

సింహగిరిపై వైభవంగా 'అంగులీయక అన్వేషణ' ఉత్సవం

"అప్పన్న ఉంగరం పోయింది"...


భక్తుల్లో ఉత్కంఠ రేపిన వినోదోత్సవం

బందీల విచారణతో అలరించిన సంప్రదాయ ఉత్సవం --

చివరకు పట్టు పీతాంబరాల్లో లభించిన ఉంగరం.

ఈవో జె. వెంకట్రావు ఆధ్వర్యంలో వైభవంగా జరిగిన 'అంగులీయక అన్వేషణ'






ఉత్తరాంధ్ర ప్రతినిధి, ఏప్రిల్ 3, యువతరం న్యూస్ : ప్రఖ్యాత పుణ్యక్షేత్రం సింహగిరిపై వెలసిన శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా, నేడు అత్యంత ఆసక్తికరమైన 'అంగులీయక అన్వేషణ' (ఉంగరాల వేట) ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. భక్తికి వినోదాన్ని జోడించి, స్వామివారి లీలలను కళ్లకు కట్టేలా నిర్వహించిన ఈ ఘట్టం భక్తజనులను మంత్రముగ్ధులను చేసింది.కళ్యాణ సమయంలో అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన బంగారు ఉంగరం కనిపించకుండా పోయిందనే నెపంతో ఈ సరదా ఉత్సవాన్ని నిర్వహించడం ఇక్కడి అనాదిగా వస్తున్న ఆచారం.అమ్మవారి ఆగ్రహంతో ఉంగరం లేకుండా ఆలయంలోకి ప్రవేశం లేదని అమ్మవారు తలుపులు మూసివేయడంతో, స్వామివారు మహారాజా అలంకారంలో తన పరివారంతో కలిసి గ్రామ వీధుల్లో అన్వేషణకు బయలుదేరారు.ఈ అన్వేషణలో భాగంగా స్వయంగా ఆలయ ఈవో జె. వెంకట్రావు దంపతులతో పాటు, సహాయ ఈఓలు, పోలీసులు, పాత్రికేయులు పలువురు భక్తులను స్వామివారి పరివారం బందీలుగా పట్టుకోవడం వారిని ఉత్కంఠభరిత విచారణచేయడం విశేషం. ఉంగరం ఎక్కడుందో చెప్పాలంటూ వారిని విచారించిన తీరు భక్తులకు కనువిందు చేసింది.? ఎక్కడ వెతికినా దొరకని ఉంగరం, చివరకు స్వామివారి పట్టు పీతాంబరాల్లోనే లభించడంతో ఉత్కంఠ వీడి భక్తులందరూ హర్షధ్వానాలు చేశారు.ఈ ఉత్సవమంతటినీ దేవస్థానం కార్యనిర్వహణాధికారి జె. వెంకట్రావు అత్యంత ప్రణాళికాబద్ధంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా, సంప్రదాయ ఉత్సవంలో స్వయంగా బందీగా పాల్గొని భక్తులలో భక్తి భావాన్ని, ఉత్సాహాన్ని నింపారు. ఆయన సారథ్యంలో ఆలయ సిబ్బంది అర్చక బృందం ఈ వినోదోత్సవాన్ని రసవత్తరంగా తీర్చిదిద్దారు."ఇది కేవలం ఉత్సవం మాత్రమే కాదు, భక్తజనులకు స్వామి వారి లీలలను గుర్తుచేసే అద్భుత ఘట్టం. లోక రక్షకుడు తన భక్తులతో కలిసి ఆడే ఈ లీలలు అందరికీ పునీత అనుభూతిని ఇస్తాయి."స్థానాచార్యులు టి.పి. రాజగోపాల్ పర్యవేక్షణలో, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు ఈ కార్యక్రమాన్ని నడిపించారు. ఏఈఓలు తిరుమలేశ్వరరావు, వి. రమణమూర్తి, పర్యవేక్షణ అధికారి బి. సత్య శ్రీనివాస్, మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్వామి, అమ్మవార్ల మధ్య జరిగిన సంవాద సేవతో అన్వేషణ ఉత్సవం మంగళప్రదంగా ముగిసింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు సింహగిరిపై సాగిన ఈ అద్భుత దృశ్యాన్ని దర్శించుకుని భక్తి పారవశ్యంలో మునిగితేలారు.ఈ సందర్భంగా ఈఓ వెంకట్రావు దంపతులు, సహాయ ఈఓలు, అధికారులు, దాతలు, నూతన వధూవరులు, పాత్రికేయులు, పోలీసు సిబ్బందిని బందీలుగా చేసిన తీరు భక్తులకు కనువిందు -- పునీత అనుభూతి కలిగించింది.భారీగా తరలివచ్చిన భక్తులు ఈ వినూత్న అన్వేషణ ఉత్సవాన్ని దర్శించుకుని భక్తి, ఆనందాలతో పునీతులయ్యారు. సింహగిరిపై నిర్వహించిన ఈ వినోదోత్సవం అందరినీ ఆనందంపజేసింది.

# సామాజిక సేవలతోనే సమాజాభివృద్ధి

రాష్ట్రప్రభుత్వ అవార్డు గ్రహీతలకు సత్కారం

డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్ : సామాజిక సేవలతోనే సమాజాభివృద్ధి మరింత సాధ్యమని డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి అన్నారు. శుక్రవారం ఎన్ఏడి జంక్షన్, కాకానినగర్ కేటీబీ కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీతలు సాసుపల్లి రాజకుమారి, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, డాక్ యార్డ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్లశ్రీనుబాబును అసోసియేషన్ సభ్యులంతా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు చిరంజీవి మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో అనేక మందికి అవసరమైన రక్తం అందిస్తూ రాజకుమారి నిరంతరంగా సేవలందిస్తున్నారన్నారు. ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని తద్వారా వేలాది మందికి ఆ రక్తంతో ప్రాణాలు నిలబెట్టేందుకు అవకాశం కలిగిందన్నారు. అలాగే 2016,2018,2026లో రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారాలు స్వీకరించిన గంట్ల శ్రీనుబాబు జర్నలిజం, ఆధ్యాత్మికతతో పాటు అనేక రంగాల్లో తనవంతు సామాజిక సేవ అందిస్తున్నారని కొనియాడారు. ప్రధానంగా కోవిడ్ సమయంలో గంట్ల శ్రీనుబాబు అందించిన సేవలు నిరుపమానమన్నారు. నిరంతరం ఎన్ జివో కో ఆపరేటివ్ సొసైటి ప్రతినిదులు ఆంజనేయులు, నూకల రామచంద్రరావులు మాట్లాడుతూ నిరంతరం పది మందికి సహాయం చేయాలనే మంచి సంకల్పం కలిగిన ఇద్దరు పురస్కార గ్రహీతలను ఒకే వేదికపై సత్కరించుకోవడం తమకు ఎంతగానో సంతోషం కలిగిస్తుందన్నారు. సన్మాన గ్రహీతలు రాజకుమారి, గంట్లశ్రీనుబాబులు మాట్లాడుతూ తమ ప్రతిభను గుర్తించి పురస్కారాలుతో ప్రోత్సాహం అందించిన రాష్ట్రప్రభుత్వంతో పాటు తమను ఆదరించి సత్కరించిన పలు సంస్థలకు వీరు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తమకు పురస్కారాలు మరింత బాధ్యతలు పెంచాయని భవిష్యత్తులో తమ పరిధి మేరకు మరింతగా సేవలందిస్తామన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ కు చెందిన ప్రతినిధులు, అధికారులు , సన్నిహితులు పాల్గొన్నారు.

# విజయవంతంగా శబలా భోజనాల సంబరాలు



తండోపతండాలుగా తరలివస్తున్న అభిమానులు

జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన భోజనం

మన ప్రకృతి వనరుల పరిరక్షణ బాధ్యత మనదే

చిరంజీవి చౌదరి, కార్యదర్శి, రాష్ట్ర ఫుడ్ ప్రోసెసింగ్ విభాగం



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్ : విజయవంతంగా శబలా భోజనాల సంబరాలు నిర్వహించుకున్నారు అని ఫుడ్ ప్రాసెసింగ్ రాష్ట్ర విభాగం కార్యదర్శి చిరంజీవి చౌదరి అన్నారు. శుక్రవారం ఉదయం సింహాచలం గోశాల వద్ద సేవ్ సంస్థ నిర్వహించిన శబల భోజనాల పండుగ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తండోపతండాలుగా తరలివస్తున్న అభిమానులను చూస్తుంటే ప్రకృతి వ్యవసాయదారుల మీద పెరుగుతున్న అభిమానానికి నిదర్శనం అన్నారు. ఈ భోజనాలు పండుగ జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టింది అన్నారు. మన ప్రకృతి వనరుల పరిరక్షణ బాధ్యత మనదే అన్నారు.భారత కిసాన్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యులు జలగం కుమారస్వామి మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా మాత్రమే పంటలు పండించడం అవసరం అన్నారు. వేలాది మంది ఈ భోజనాలు పండుగను జయప్రదం చేయడం ఆనందంగా ఉంది అన్నారు.ఆంధ్రా విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి జి ఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా వ్యవసాయం చేయడం అవసరం అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రకృతి ఆధారంగా పంటలు పండించే రైతుల సంఖ్య పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సేవ్ సంస్థ వ్యవస్థాపకులు విజయరాం, మిలెట్స్ రాంబాబు, ఆయుర్వేద వైద్యులు సుందరరాజ పెరుమాళ్, జిల్లా అటవీ శాఖ అధికారి రవీంద్ర ధామా, విఎంఆర్ డిఎ చీఫ్ అర్బన్ ప్లానర్ వి.శిల్ప, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ ప్రసాద్, విశాఖ పోర్టు ట్రస్టు ఉద్యానవన అధికారి రాధిక, ఫుడ్ ప్రాసెసింగ్ విభాగం ఉత్తర ఆంధ్ర అధికారి జనార్ధన్ లు మాట్లాడారు. అతిథులకు ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు డా " ఎం.అర్.యన్.వర్మ తమ సంస్థ యుజెఫ్ మీడియా డైరీలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంకల్ప కళా గ్రామం ప్రతినిధి ఆకుల చలపతి రావు, తులసి నేచరల్స్ సత్యనారాయణ, మేంగొ మేన్ అప్పాజీ, దేశీయ ఆవులు ప్రదర్శన నిర్వహించిన మహేష్ , మేడ్ గార్డెనర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యన్నా నీకిది తగదు.

క్షమాపణ చెప్పండి : విదసం డిమాండ్.



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్ : జాతరలో దప్పుకొట్టే దళితుడిని చెంప దెబ్బలు కొట్టిన స్పీకరు అయ్యన్న పాత్రుడు బహిరంగ క్షమాపణ చెప్పాలని విదసం ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.. రాష్ట్రంలో అత్యున్నత పదవిలో ఉండి విజ్ఞతతో ఉండాల్సిన వ్యక్తులు ఉత్సవంలో డప్పు కొట్టే మైల పల్లి దాసును అవమానకరంగా కొట్టడం నేరపూరితం, అమానుసం దీనికి పచ్చాత్తాప పడకుండా తిరిగి బాధితుడి చేత వీడియో లో మాట్లాడించి ఘటనను చిన్నది లేదా ఎవరో రాజకీయం చేస్తున్నారని చిలకపలుకులు పలికించడం వల్ల పోలీసు పిర్యాదు నుండి తప్పించుకోగలరు కాని సమాజం మిమ్మల్ని ఉపేక్షించదూ .. పోలీసు సుమోటోగా కేసు పెట్టాలన్నారు . ఈ ఘటనకు ఖచ్చితంగా అయ్యన్న పాత్రుడుదే బాధ్యత అని వెంకట రావు నొక్కి చెప్పారు.. బేషరతుగా బహిరంగంగా బాధితుడికి క్షమాపణ చెప్పి తప్పును సరిదిద్దుకోవాలని వెంకట రావు హితవు పలికారు. స్పీకరు స్పందించక పోతే దళిత సంఘాలు రోడ్డెక్కుతాయని హెచ్చరించారు .

# 3వ వార్డులో సామాజిక భవనాలు నిర్మించండి.



భీమిలి ఎమ్మెల్యే గంటాకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి

ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్ : భీమిలి జోన్ 3వ డివిజన్లో పెండింగ్ లో ఉన్న సామాజిక భవనాలు, కళ్యాణమండపాలు నిర్మించాలని కోరుతూ భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకు ఇచ్చిన వినతిపత్రం ద్వారా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. విశాఖ ఎంవిపిలో ఉన్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసంలో గంటా నూకరాజు మర్యాదపూర్వకంగా కలసి భీమిలి జోన్ 3వ డివిజన్లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా మంగళవీధి, ఎన్టీఆర్ కోలనీ, నేరళ్లవలస కోలనీ, అప్పికొండవీధిలో నూతనంగా సామాజిక భవనాలు నిర్మించాలని కోరారు. బోయవీధి, తోటవీధి, కృష్ణాకోలనీ, రెల్లివీధి, గొల్లలపాలెంలో ప్రస్తుతం ఉన్న సామాజిక భవనాలపై మరొక అంతస్తు నిర్మించినట్లయితే స్థానికులకు ఉపయోగ కరంగా ఉంటుందని అన్నారు. శిదిలావస్థలో ఉన్న మహాత్మాగాంధీ కళ్యాణ మండపాన్ని పూర్తిగా పడగొట్టి నూతనంగా నిర్మించాలని కోరారు. గొల్లలపాలెంలో కొండపై నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణమండపం యొక్క పనులు మధ్యలో ఆగిపోయాయని త్వరతగతిన నిర్మించడానికి అధికారులకు ఆదేశాలు జారీచేయాలని కోరారు. అదేవిదంగా ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులకు కావలసిన పరికరాలను సమకూర్చవలసినదిగా కోరారు. 2014-19 మధ్యకాలంలో తమరు భీమిలి శాసనసభ్యులుగా, విద్యాశాఖ మంత్రిగా ఉండేటప్పుడు నిర్మించిన సామాజికభవనాలు ఉన్నాయని వాటిపై మరొక అంతస్తు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి నిధుల విడుదలకు మార్గం సుగమం చేయవలసినదిగా గంటా నూకరాజు విజ్ఞప్తి చేశారు

# కర్నూలులోని భారత్ ఆగ్రో ఏజెన్సీస్ మహీంద్రా ట్రాక్టర్ షోరూమ్ ఘనంగా నూతన లోగో ఆవిష్కరణ.




కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్ : కర్నూల్ నగరంలోని స్థానిక ఆటోనగర్ హైవే నందు భారత అగ్రో ఏజెన్సీస్ వారి మహీంద్రా ట్రాక్టర్ షోరూమ్ నూతన లోగో ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షోరూమ్ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. మహీంద్రా ట్రాక్టర్ల సంస్థ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, పాత లోగో రగ్ రగ్ మే లాల్ హై స్థానంలో 'లాల్ లాల్ లల్కార్' అనే సరికొత్త లోగోను ఆవిష్కరించారు. కర్నూలు మహీంద్రా షోరూమ్ భారత్ ఆగ్రో ఏజెన్సీస్ విజయవంతంగా 15వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం విశేషంగా ఉందన్నారు. ఈ వేడుక ఉత్సవాల్లో భాగంగా షోరూమ్ యాజమాన్యం మరియు సిబ్బంది కలిసి నూతన లోగోతో ఆవిష్కరణ చేశారు. ఈ ఆనందోత్సాహాలతో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మహీంద్రా ట్రాక్టర్స్ యాజమాన్యం మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరాల్లో కస్టమర్ల ఆదరణతో మార్కెట్ వాటా క్రమంగా పెరుగుతూ వస్తోందని, భవిష్యత్తులో కూడా ఇదే మద్దతును కొనసాగించాలని యాజమాన్యం ఆకాంక్షించింది. సరికొత్త లోగోతో సంస్థ మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ ఎండిలు వహీద్ హుస్సేన్, నిసార్ అహ్మద్ మేనేజర్ ఎం హబీబ్ భాషా, షోరూం సిబ్బంది సర్వీస్ విభాగం వారు మరియు కస్టమర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు , అక్రమ పార్కింగ్, రహదారి ఆక్రమణల పై ప్రత్యేక చర్యలు.

నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు.





కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 03 యువతరం న్యూస్ : శుక్రవారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసులు మరియు మునిసిపల్ కార్పోరేషన్ వారు సంయుక్తంగా కర్నూలు నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు ప్రత్యేక చర్యలు చేపట్టారు.నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద వాహనదారులు మరియు పాదచారులకు కలుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా రహదారులను ఆక్రమించిన తోపుడు బండ్లు, అనధికారిక పార్కింగ్‌లు మరియు ఇతర అడ్డంకులను తొలగించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలో ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. రహదారులపై వాహనాలను అడ్డంగా నిలపకుండా ఉండాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# శ్రీరామ నగర్ లో అనారోగ్యం కారణం చేత మరణించిన దేవన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సిపిఎం పార్టీ నాయకులు.



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 03 యువతరం న్యూస్ : 23వ వార్డు శ్రీరామ నగర్ లో అనారోగ్యం కారణం చేత మరణించిన దేవన్న కుటుంబానికి సిపిఎం పార్టీ వార్డు కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ నరసింహులు వార్డు కార్యదర్శి కెవి జనార్దన్ రావు నాయకులు ఎస్ అజ్మత్ శేషం రాజు ఎన్ నరసింహులు కే జానకి రామ్ ల చేతుల మీదుగా ఒక పాకెట్ బియ్యం 5000/- రూపాయలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. సిపిఎం పార్టీ నగర కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ నరసింహులు మాట్లాడుతూ శ్రీరామ నగర్ లో నివాసం ఉంటున్నటువంటి దేవన్న పెళ్లిళ్ల పేరయ్యగా పెళ్లి సంబంధాలు చూస్తూ వధూవరుల తల్లిదండ్రులు ఇచ్చిన పారితోషకంతో కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం చేసుకునేవాడు. ఈ మధ్యకాలంలోనే అనారోగ్యానికి గురై కొంతకాలం వైద్య చికిత్స అందించిన కోలుకోలేక మరణించాడు. దేవన్న కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా జరిగిన శ్రీ లక్ష్మీ క్రీడో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవ వేడుకలు.




కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్ : కర్నూల్ నగరం ఎస్వి కాంప్లెక్స్ ఎదురుగా బి ఏ ఎస్ ఫంక్షన్ హాల్ నందు శ్రీలక్ష్మి క్రీడా గ్రూప్ ఆఫ్ స్కూల్స్, బి వి ఆర్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ హాజరయ్యారు విద్యార్థుల డాన్సులతో బిఏఎస్ ఫంక్షన్ హాల్ కేరింతలతో దద్దరిల్లింది. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ టి శ్రావణ లక్ష్మి మాట్లాడుతూ మేము పిలవగానే మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ రావడం చాలా సంతోషమన్నారు. మేము ఈ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ను తీసుకొని ఒక సంవత్సరం పూర్తయింది. మొదటి సంవత్సరమే ఈ వార్షికోత్సవ వేడుకలు ఇంత ఘనంగా జరగడం సంతోషకరమన్నారు. విద్యార్థుల డాన్సులు కనువిందు చేశాయన్నారు. అంతేకాకుండా విద్యార్థులు తరగతులలో ఎడ్యుకేషన్ పరంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్స్, మెమెంటోస్ ను అందించామన్నారు. ఉపాధ్యాయులకు కూడా సర్టిఫికెట్స్ ను అందించామన్నారు. మా స్కూలులో మొత్తం విద్యార్థులు 320 మంది ఉన్నారు. మా శ్రీ లక్ష్మి క్రీడో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో మంచి క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కార్తీక్, డివిఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ సుశీల, క్రీడో స్కూల్ ప్రిన్సిపాల్ కౌసర్, అకాడమిక్ కోఆర్డినేటర్ అంజి, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డోన్‌లో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు.




(డోన్ ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్) : నంద్యాల జిల్లా,డోన్ పట్టణం లో గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు స్థానిక చర్చిల్లో యేసుక్రీస్తు త్యాగాలను స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు, సామూహిక ఆరాధనలు చేపట్టారు. ఈ సందర్భంగా పాస్టర్లు,ప్రభువు మానవాళికి అందించిన ప్రేమ, కరుణ,శాంతి సందేశాలను విశదీకరించారు. బైబిల్ మిషన్ ఏవో రెవరెండ్ బందెల రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విశేష సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, అధికారుల క్షేమం, కూటమి పాలకుల విజయవంతమైన పాలన,దేశ రక్షణ కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొలవాలని ప్రార్థించారు.

# జిల్లాలో గార్మెంట్ పరిశ్రమలను ఏర్పాటు చేయాలి.

-పరిశ్రమల ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పించాలి.

-అవసరమైన భూములు కేటాయిస్తాం.

-రాష్ట్ర ఆర్థిక �డ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.





ఉరవకొండ ప్రతినిధి 03 యువతరం న్యూస్ :-అనంతపురం జిల్లాలో గార్మెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఆర్థిక డ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనం నుంచి గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ కు చెందిన అరవింద్ గ్రూప్ గార్మెంట్స్ ప్రతినిధులతో అనంతపురం జిల్లాలో గార్మెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేసి అంశంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో గార్మెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అరవింద్ గ్రూప్ గార్మెంట్స్ ప్రతినిధులను ఆహ్వానించారు. గార్మెంట్ పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా వేలాది మందికి ఉపాధి లభించడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములను ప్రభుత్వం నుంచి కేటాయించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకువచ్చేందుకు, పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అన్ని రకాలుగా కృషి చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహాయ సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమలు ఏర్పాటుపై అరవింద్ గ్రూప్ ప్రతినిధులతో చర్చించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, ఏపీఐఐసి జెడ్ఎం నాగకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో త్రాగునీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొని నీటిని అందించాలి.

అధికారుల నిర్లక్ష్యం వల్ల నీటి కొరత రాకూడదు.

రాష్ట్ర ఆర్థిక డ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.




ఉరవకొండ ప్రతినిధి ఏప్రిల్ 03 యువతరం న్యూస్ :- వేసవిలో త్రాగునీటి ఎద్దడిని జిల్లాలో సమర్థవంతంగా ఎదుర్కొని ప్రతి ఒక్కరికి నీటిని అందించాలని రాష్ట్ర ఆర్థిక డ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు, కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో శుక్రవారం వేసవి నేపథ్యంలో ఎదురయ్యే త్రాగునీటి ఎద్దడి, నివారణ చర్యలపై ఆర్డబ్ల్యూఎస్, ఏపీఎస్పీడీసీఎల్, సత్యసాయి వాటర్ బోర్డ్ అధికారులతో ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తో కలిసి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సమీక్ష నిర్వహించారు,ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులు సమర్థవంతంగా సమన్వయంతో పని చేసి త్రాగునీరు అందించాలని అన్నారు. ముందస్తుగా నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుని అమలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, జేసి నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఎక్కడైనా నీటి సమస్య తలెత్తితే, దానికి సంబంధిత అధికారులు మరియు సూపర్‌వైజరీ అధికారులు పూర్తి బాధ్యత వహించాలన్నారు. ?అధికారుల నిర్లక్ష్యం వల్ల నీటి కొరత రాకూడదన్నారు. బోర్ల జియో ట్యాగింగ్ కు సంబంధించి 100 బోర్లకు జియో ట్యాగింగ్ పూర్తయిందని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నిర్ధారించగా, ?ప్రతి బోరు ఎక్కడ ఉంది మరియు దాని ప్రస్తుత స్థితి (పనిచేస్తోందా లేదా అనేది) గూగుల్ మ్యాప్స్‌లో అందుబాటులో ఉందా అని ఆరా తీశారు. అవసరమైతే అధికారులు మూడు నెలల పాటు ఆయా నియోజకవర్గాల్లోనే ఉండాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం సర్పంచులు లేనందున, ప్రత్యేక అధికారులు నీటి సరఫరా బాధ్యతను తీసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని బిల్లుల సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. ప్రధానంగా వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మరియు అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. శ్రీ సత్యసాయి త్రాగు నీటి పథకం కింద గత ప్రభుత్వం మిగిల్చిపోయిన బకాయిలు సుమారు 60 కోట్లు కాగా, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 41 కోట్లు విడుదల చేసామని స్పష్టం చేశారు. అత్యవసరమైన వాటికి ఎంత అవసరం అయితుందో తెలపాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, సత్యసాయి వాటర్ బోర్డ్ డిఈ రామారావు, మెంబర్ సెక్రెటరీ ప్రభాకర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ డిఈలు, తదితరులు పాల్గొన్నారు

# అప్పులు అధికమై.. బతుకు భారమై..!

## పురుగుల మందు తాగి యువ కౌలు రైతు ఆత్మహత్య


పామిడి, ఏప్రిల్ 3 యువతరం న్యూస్: ఏటా రూ. లక్షల్లో పెట్టుబడి పెట్టి పంటలు సాగుచేసినా.. సరైన దిగుబడి లేక తీవ్ర నష్టాలతో అప్పులు అధికమై.. బతుకు భారమై.. యువ కౌలు రైతు ఎర్రపోతన్న గారి మల్లికార్జున (31) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఎద్దులపల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. బంధువులు, పోలీసుల వివరాల మేరకు... మండలంలోని ఎద్దులపల్లి గ్రామానికి చెందిన ఎర్రపోతన్నగారి పెద్దపుల్లన్న కుమారుడు మల్లికార్జున మామిడితోట, భూములు కౌలుకు తీసుకొని జీవనం కొనసాగించేవాడు. ఈ ఏడాది ఐదు ఎకరాల మామిడి తోటతో పాటు మూడు ఎకరాలలో వరిపంటను సాగు చేశాడు. పంటలు దిగుబడి వచ్చేందుకు మందులు, ఎరువులకు రూ. లక్షల్లో అప్పు చేసి పెట్టుబడి పెట్టాడు. వివిధ తెగుళ్లు, దోమపోటుతో వరి పంట పూర్తిగా కోల్పోయాడు. ఇటీవల కురిసిన వర్ష బీభత్సానికి మామిడి కాయలు పెద్దఎత్తున రాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయాడు. రబీలో సాగు చేస్తున్న వరిపంట సైతం తెగుళ్ల బారిన పడింది. దీంతో అప్పులు సుమారు రూ. 10లక్షలకు చేరుకున్నాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలించక పోవడంతో పంటల సాగు పెట్టుబడులకు తెచ్చిన అప్పులు తీర్చే మార్గం లేక తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఇంట్లో భార్య గాదెమ్మతో అప్పులు ఎక్కువయ్యాయి.. బతకాలనిలేదంటూ కలత చెందుతుండడంతో కుటుంబ సభ్యులు, బంధువులు సర్ది చెప్పారు. మామిడి తోటకు వెళ్తున్నానంటూ బయటకు వెళ్లి గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఇంటికి వచ్చాడు. అపస్మారకస్థితిలోకి వెళ్లి వాంతులు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. ఆసుపత్రి ప్రాంగణంలో మృతుని కుటుంబ సభ్యులు, బంధువుల రోదన చూపరులను కంటతడి పెట్టించేసింది. మృతునికి భార్య గాదెమ్మతో పాటు కుమార్తెలు మమత, సుస్మలత, కుమారుడు విష్ణు కుమార్ ఉన్నారు. భార్య గాదెమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# మోడీ పుష్కర కాలంలో పుష్కలంగా దేశాభివృద్ధి.

## బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

పెద్ద దోర్నాల,ఏప్రిల్3, యువతరం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి పార్లమెంట్ చట్టబద్ధత కల్పించడం రాష్ట్ర భవిష్యత్తుకు మేలైన శుభపరిణామమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని ధోర్నాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మోడీ పుష్కర కాలంలో దేశం పుష్కలంగా అభివృద్ధి వైపు శరవేగంగా పయనిస్తుందని అన్నారు.అమరావతికి చట్టబద్ధత తీసుకురావడంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు.ఈ సందర్భంగా మోదీ చేసిన సేవలకు గాను ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.అమరావతి రాష్ట్ర అభివృద్ధికి కేంద్రబిందువుగా నిలుస్తుందని, ఇది ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు మరియు ఉద్యోగ అవకాశాలను తీసుకువస్తుందని ఆయన తెలిపారు.గత 12 సంవత్సరాల్లో మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగిందని కొనియాడారు. ఇక మార్కాపురం జిల్లా అభివృద్ధి విషయానికొస్తే,



కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రాంతానికి మరిన్ని మౌలిక సదుపాయాలు అందించాలని ఆయన కోరారు.ముఖ్యంగా మార్కాపురం జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణ,కేంద్రీయ విద్యాలయాల స్థాపన, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా, మార్కాపురం నుంచి శ్రీశైలం వరకు రైల్వే సౌకర్యం కల్పించడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి దోహదం అవుతుందని, పర్యాటకం మరియు వ్యాపార రంగాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.ఈ ప్రాజెక్టులు అమలులోకి వస్తే మార్కాపురం జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.మొత్తంగా అమరావతి చట్టబద్ధతతో పాటు మార్కాపురం జిల్లాకు కేంద్ర ప్రోత్సాహం లభిస్తే,రాష్ట్రం మరియు ప్రాంతం రెండూ వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శులు జెవి నారాయణ,తంగిరాల అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మద్దెల లక్ష్మి,పార్టీ సీనియర్ నాయకులు ఎస్.వీర రాఘవ రెడ్డి,తంగిరాల సీతారామిరెడ్డి,దాసరి అంకయ్య,యలకపాటి పోలయ్య,మండ్ల బాల కాశయ్య,మండ్ల వెంకట నారాయణ,తదితరులు పాల్గొన్నారు

# గ్రేస్ మందిరంలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు ఘనంగా



జీలుగుమిల్లి ఏప్రిల్ 03 యువతరం న్యూస్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం జీలుగుమిల్లిలో స్థానిక గ్రేస్ మందిరంలో గుడ్ ఫ్రైడే వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగాయి. దైవజనులు పాస్టర్ ఎజ్రా శాస్త్రి, సిస్టర్ నిర్మలాశాస్త్రి, ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. యేసుక్రీస్తు మానవాళి పాప పరిహారార్థం సిలువపై అనుభవించిన అపార శ్రమలను, త్యాగాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు ఈ కూడికలో ప్రధానంగా సిలువపై యేసు పలికిన ఏడు శ్రమల మాటలను పఠించి, వాటిపై ధ్యానం చేశారు ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ఏడుగురు విశ్వాసులు చదవగా, మరో ఏడుగురు ఆయా మాటల వెనుక ఉన్న దైవిక సందేశాన్ని మరియు ప్రాముఖ్యతను సంఘస్తులకు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం ప్రతి మాటపైనా ఏడుగురు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ ఆరాధనలో భాగంగా సిస్టర్ నిర్మలశాస్త్రి, పాల్గొని ప్రత్యేక సందేశాన్ని ఇచ్చారు. యేసుక్రీస్తు సిలువపై చూపిన నిరుపమానమైన ప్రేమ గురించి ఆమె విశ్వాసులకు హృదయవిదారకంగా వివరించారు. తనను హింసించిన వారిని సైతం క్షమించిన క్రీస్తు ప్రేమను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన ఆరాధన క్రమాన్ని ఆమె ఎంతో భక్తిభావంతో ముందుండి నడిపించారు. ఆమె నడిపించిన ప్రార్థనలు, స్తుతి గీతాలు సంఘస్తులలో ఎంతో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాయి.క్రీస్తు ప్రేమ, క్షమాగుణం, త్యాగనిరతిని చాటిచెప్పిన ఈ ప్రార్థనల కూడికలో ఇశ్రాయిల్, జ్యోతి, నాగరాజు, తిరుపతిరావు, గంగాధర్, వెంకట్రావు, మహేష్, సంఘ పెద్దలు, యవ్వనస్తులు, స్త్రీలు మరియు అధిక సంఖ్యలో సంఘస్తులు పాల్గొన్నారు.



# త్వరలోనే అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు



అనకాపల్లి ప్రతినిధి ఏప్రిల్ 3 యువతర న్యూస్అనకాపల్లి టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 'గ్రీవెన్స్ సెల్'లో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. అర్హులైన పేదలందరికీ త్వరలోనే పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, భూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్ సహకారంతో కృషి చేస్తామని తెలిపారు.

# చలివేంద్రం ప్రారంభించిన.. కర్నూల్ డిఎస్పి జె .బాబు ప్రసాద్.




కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్ : కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర ప్రజల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం కర్నూల్ డిఎస్పి జె. బాబు ప్రసాద్ ప్రారంభించారు. కర్నూల్ డిఎస్పి మాట్లాడుతూ...కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వేసవికాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు, వాహనదారులకు చల్లని త్రాగునీరు పొందేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజల సేవలో భాగంగా ట్రాఫిక్ పోలీసులు ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపడుతున్నారని, వేసవి కాలంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే పండుగ వేడుకలు



పెద్దకడబూరు మార్చి 3 (యువతరం న్యూస్) : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో స్థానిక సిఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలను సంఘ పెద్దల ఆధ్వర్యంలో శుక్రవారం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి ముత్తు మనోహర్ బాబు బాబు మాట్లాడుతూ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన 'గుడ్ ఫ్రైడే' సందర్భంగా ఏసుక్రీస్తు త్యాగాలను స్మరించుకుందాం. మానవాళి పాప విమోచనం కోసం ఏసు తన ప్రాణాన్ని త్యాగం చేశాడు. ప్రేమ, త్యాగం, విశ్వాసం తదితర సుగుణాలను ప్రపంచ మానవాళికి పరిచయం చేసిన ఏసుక్రీస్తు బోధనలు ఈనాటికీ అనుసరణీయం. ప్రేమపాత్రమైన ఆయన జీవిత సందేశం మనకు ఆదర్శం కావాలి అనీ విశ్వాసులకు సిలువను గూర్చిన బోధనలు విశ్వాసులకు బోధించారు, మొదటి మాటగా, తండ్రి వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వారిని క్షమించుము, రెండవ మాటగా, నేడు నీవు నాతో పరదేశిలో ఉందువు. మూడవ మాటగా, అమ్మ ఇదిగో నీ కుమారుడు ఇదిగో నీ తల్లి, నాల్గవ మాటగా, ఏలి ఏలి లామా సభక్తానీ, ఆ మాటకు అర్థం నా దేవా నా దేవా నన్ను ఎందుకు చేయి విడిచితివి, ఐదవ మాటగా, లేఖనం నెరవేరునట్లుగా నేను దప్పికొనుచున్నాను, ఆరో మాటగా, యేసు... సమాప్తమైనదని చెప్పి తలవంచి తన ఆత్మను అప్పగించెను, ఏడవ మాటగా, తండ్రి నా ఆత్మను నీ చేతికి అప్పగించుకొనుచున్నాననెను, ఈ ఏడు మాటలకు సంఘ కాపరి ముత్తు మనోహర్ బాబు విశ్వాసులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో సగ పెద్దలు సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి శుభ్రతకు ముందడుగు

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చర్యలు




లింగాల ఏప్రిల్ 3 యువతరం న్యూస్ : లింగాల మండలం రాయవరం గ్రామంలో గ్రామ సర్పంచ్ పద్దతి శ్రీను యాదవ్, ఉప సర్పంచ్ జ్యోతి శివానందన్ ఆధ్వర్యంలో శుక్రవారం 99 ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడం, రహదారులపై ప్రయాణికుల భద్రతను పెంపొందించడం, పరిశుభ్రతను కాపాడడం లక్ష్యంగా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో యాపట్ల గేట్ నుంచి రాయవరం వెళ్లే ప్రధాన రహదారిపై ఇరువైపులా పెరిగిన పిచ్చి చెట్లు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో అంబటిపల్లి గ్రామ సర్పంచ్ జంబుల శ్రీవాణి హనుమంత్ రెడ్డి సమన్వయంతో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సౌకర్యం కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రహదారుల పరిశుభ్రత, ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శంకర్, లలితరాజు, తిరుపతమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లావుడ్య హతిరాం, మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి, గ్రామ పెద్దలు లోకనాథం గౌడ్, బైకని రాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె సంస్కృతికి పునర్జీవం - కడిమెట్లలో అంతర్ రాష్ట్ర గిరిక పోటీలు ప్రారంభం



ఎమ్మిగనూరు ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్: గ్రామాల్లో సంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచే అంతర్ రాష్ట్ర గిరిక పోటీలు వైఎస్ఆర్సిపి ఎమ్మిగ నూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఘనంగా ప్రారంభిం చారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సీఈసీ సభ్యులు ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించ బడింది. గ్రామీణ వాతావరణంలో ఉత్సాహభరితంగా సాగిన ఈ పోటీలు ప్రజల్లో ఆనందాన్ని నింపాయి.ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి సంప్రదాయ పోటీలు పల్లెల్లో రైతులకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయని, గ్రామీణ సంస్కృతిని కాపాడటంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండల ఎంపీపీ గొల్ల కేశన్న కడిమెట్ల సర్పంచ్, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రైస్తవులకు గుడ్ ఫ్రైడే పండుగ శుభాకాంక్షలు

### మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ మీ ఎన్ రాఘవేంద్ర రెడ్డి



పెద్దకడబూరు మార్చి 3 (యువతరం న్యూస్) : మంత్రాలయం నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలు పెద్దకడబూరు మంత్రాలయం కోసిగి కౌతాళం. ఆయా గ్రామాల ప్రజలకు మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి క్రైస్తవ సహోదరీ సహోదరులకు శుక్రవారం గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన 'గుడ్ ఫ్రైడే' సందర్భంగా ఏసుక్రీస్తు త్యాగాలను స్మరించుకుందాం. మానవాళి పాప విమోచనం కోసం ఏసు తన ప్రాణాన్ని త్యాగం చేశాడు. ప్రేమ, త్యాగం, విశ్వాసం తదితర సుగుణాలను ప్రపంచ మానవాళికి పరిచయం చేసిన ఏసుక్రీస్తు బోధనలు ఈనాటికీ అనుసరణీయం. ప్రేమపాత్రమైన ఆయన జీవిత సందేశం మనకు ఆదర్శం కావాలి అని అన్నారు.

## సూర్య ప్రభ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ చౌడేశ్వరీ దేవి



అమడగూరు ఏప్రిల్ 3( యువతరం న్యూస్ ) : అమడగూరు, మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు చౌడేశ్వరీ దేవి సూర్యప్రభ వాహనంపై శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చింది.అమ్మవారిని ప్రత్యేక వాహనంలో అలంకరించారు.ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు.సూర్య ప్రభ వాహన కార్యక్రమాన్ని చీకిరేవులపల్లి గ్రామస్తులు ఉత్సవ కార్యనిర్వాహకులుగా వ్యవహరించారు.మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షతో శ్రీ చౌడేశ్వరి దేవికి జ్యోతులు,బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు .అనంతరం చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పల్లకిలో పూలు,విద్యుత్ లైట్లతో అలంకరించారు.ఈ సందర్భంగా చుట్టు పక్కల గ్రామాలు నుంచి భక్తులు తరలివచ్చి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం గ్రామస్తులు భక్తుల కోసం చెక్కభజనలు, కోలన్నలు, ఏర్పాటు చేసి భక్తి పాటలతో భక్తులను హోరేత్తించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లెలో అమృత ధార సేవా కార్యక్రమం - 40 మంది రోగులకు అన్నదానం.






రేపల్లె, ఏప్రిల్ 03, యువతరం న్యూస్: రేపల్లె పట్టణంలో సేవాభావంతో కొనసాగుతున్న అమృత ధార కార్యక్రమం ద్వారా శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 40 మంది రోగులు వారి సహాయకులకు రుచికరమైన భోజనం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం రేపల్లె సభ్యులు సమిష్టిగా నిర్వహించి, సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. రోగుల ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాంక్షిస్తూ, వారి అవసరాలను గుర్తించి ఈ సేవ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని సంఘ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షురాలు పొన్నూరు గౌరీ రామకుమారి, అధ్యక్షురాలు కె సత్యవతి, సంఘానికి చెందిన మహిళలు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## పదవీ కాలం ముగిసిన సర్పంచులకు ఘన సన్మానం



కొత్తపల్లి ఏప్రిల్ 2 యువతరం న్యూస్ : గ్రామ పంచాయతీలలో సర్పంచ్ కాలం ముగియడంతో శుక్రవారం నందికొట్కూరు నియోజకవర్గం వైసిపి కార్యాలయంలో నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ధారా సుధీర్ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండల గ్రామ సర్పంచులకు ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచులు అతి క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా నిలబడి పోరాడారన్నారు.సర్పంచుల పదవీకాలం ముగిసిందనీ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా వారి పై మరింత బాధ్యత పెరిగిందన్నారుమన పార్టీ తరపున మనందరి తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటూ వారు చేసిన సేవ చాలా చాలా అమూల్యమైనవిఅని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పదవీ విరమణ పొందిన సర్పంచులు జడ్పీటీ సభ్యులు సోమల సుధాకర్ రెడ్డి , మండల ఉపాధ్యక్షులు సింగారం వెంకటరమణ మాజీ మండల ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, ముసలిమడుగు ఎంపీటీసీ, నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షుడు రహంతుల్లా నాయకులు రామలింగారెడ్డి, నారాయణరెడ్డి వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విలీనం పేరును వాడుకొని రాజకీయాలు చేస్తున్నారు

### -అభివృద్ధిలో పద్మశ్రీ మాచాని సోమప్ప వారసులు బీవీ కుటుంబం

### -మాచాని సోమనాథ్ కాలక్షేప రాజకీయాలు చేస్తున్నారు

### -అన్ని వర్గాల మద్దతుతోనే బివి కుటుంబం 30 ఏళ్ల నుంచి రాజకీయం చేస్తున్నారు

### -టీడీపీ చేనేత నాయకులు



ఎమ్మిగనూరు ప్రతినిధి : ఏప్రిల్ 3 యువతరం న్యూస్ : ఆప్కోలో వైడబ్ల్యుసిఎస్ సొసైటీని విలీనం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, కేవలం చేనేతలు తయారు చేసిన వస్త్రాలకు మార్కెటింగ్ కోసమే అని టీడీపీ రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప, టీడీపీ చేనేత నాయకులు మాచాని శివశంకర్, మాచాని మహేష్, దామా నరసింహులు, బండా నర్సప్పలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు ఎమ్మిగనూరు చేనేతల సమస్యల గురించి, సొసైటీ గురించి అడిగారని తెలిపారు. ప్రస్తుతం సొసైటీ పరిస్థితి గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లారన్నారు. ప్రభుత్వం దృష్టి సారించి మార్కెటింగ్ కొరకు చర్యలు చేపట్టిందన్నారు. వందల్లో ఉండే సొసైటీ డిపోలు కేవలం 16 కు చేరుకోవడంతో అమ్మడానికి వీలు ఉండకపోవడంతో ఆప్కో ద్వారా అమ్మకాలకు సులభం ఉంటుందని చెప్పారు. వైసీపీతో కొంతమంది జత కట్టి విలీనం పేరును వాడుకుని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి చేనేతలపై గౌరవంతో మున్సిపల్ చైర్మన్ ఇవ్వడంతో ఆ సంప్రదాయం నేటికీకొనసాగుతుందన్నారు. ఎవరి సొంత ఆస్తులు కాదు ఊరి మంచి శ్రేయస్సు గురించి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆలోచిస్తున్నారని, అభివృద్ధిలో ఆయన ముందు వరుసలో ఉన్నారని తెలిపారు. అభివృద్ధి విషయంలో పద్మశ్రీ మాచాని సోమప్ప వారసులుగా బీవీ కుటుంబమని వేరే రకంగా ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. ఏ విషయమైనా మొదట చేనేతలను సంప్రదించిన తర్వాతే ముందుకు పోతారని తెలిపారు. జౌళిశాఖకు సొసైటీ అధికారులు 16 అవుట్ లెట్లలో తమ ఉత్పత్తులు సరిపోవడం లేదని వేరే సొసైటీల నుండి కొనుగోలు చేసేందుకు వీలు కల్పించాలని లేఖ రాశారు. ఇతర సొసైటీల నుండి కాకుండా ఆప్కో సంస్థ ద్వారా పరస్పర సహకారంతో వ్యాపారం చేసుకుంటే లాభాలు ఉంటుంద తెలిపారు. ఆప్కో ద్వారా మార్కెటింగ్ మంచిగా ఉంటుందని సర్వసభ్య సమావేశానికి తీసుకొచ్చారు తప్ప ఎవరు కూడా ఈ నిర్ణయం తీసుకోలేదన్నారు. మాచాని సోమనాథ్ చేనేత దూరం అవుతున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కూటమి పార్టీలో ఉన్నామంటూ చెప్పుకునే మీరు అందరి సరిగా ధర్నాకు కూర్చున్నారన్నారు. సోమనాథ కాలక్షేప రాజకీయ మాటలు మాట్లాడడం మంచిది కాదన్నారు. సొసైటీలో మీ తండ్రి వచ్చిన తర్వాత సభ్యుల సంఖ్య తగ్గిందన్నారు. మీ దయ వల్ల బీవీ. మోహన్ రెడ్డి ఎమ్మెల్యే, మంత్రి కాలేదని, ఎమ్మిగనూరులో ఉన్న అన్ని వర్గాల మద్దతుతో 30 ఏళ్ల రాజకీయం చేశారని గుర్తు చేశారు. 1972-74లో మాచాని శివన్న రాయ ఫాబ్రిక్స్ పేరుతో విక్రయ సంఘం ద్వారా అమ్మకాలు జరిపారని, అప్పటిలోనే ఆప్కో చైర్మన్ గా కొనసాగారని గుర్తు చేశారు. పెద్దలు తీసుకున్న చర్య ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తీసుకున్నారని తెలిపారు. విలీనం పేరుతో ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. చేనేతలకు న్యాయం జరగాలంటే ఒక్క టీడీపీ, ఎమ్మెల్యే బీవీతోనే సాధ్యం అవుతుందన్నారు. గతంలో ఎమ్మిగనూరుకు వచ్చిన టెక్స్ టైల్ పార్క్ కడపకు తరలిస్తుంటే మీరు ఎందుకు నోరు విప్పలేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో టీడీపీ చేనేత నాయకులు కామర్తి మహేష్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి బిల్లు ఆమోదం.. జీలుగుమిల్లిలో బీజేపీ ఘన సంబరాలు

జీలుగుమిల్లి ఏప్రిల్ 03 యువతరం న్యూస్ : అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన సందర్భంగా మండలంలో బీజేపీ నాయకులు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా సంబరాలు నిర్వహించారు. చాట్రాతి ప్రసాద్ నివాసం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకులు కార్యకర్తలకు పరస్పరం అభినందనలు తెలుపుకుంటూ ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ బిల్లుకు పూర్తి మద్దతు ఇచ్చి ఆమోదానికి కీలక పాత్ర పోషించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి దూరదృష్టి నాయకత్వం వల్లే రాష్ట్రానికి స్థిరమైన రాజధాని దిశగా ముందడుగు పడిందని పేర్కొన్నారు.అమరావతి రాజధాని నిర్ణయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజల దీర్ఘకాల ఆశలు నెరవేరే దిశగా ఇది కీలక నిర్ణయమని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ముందుకు సాగుతున్నాయని భవిష్యత్తులో మరణి అభివృద్ధి కార్యక్రమాలకు అమలు చేస్తామని నాయకులు స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కరిబండ్ల నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొర్రగం వెంకటలక్ష్మి, ఏఎంసీ వైస్



ప్రెసిడెంట్ కొండేపాటి రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు గుడ్ల రాంబాబు, జిల్లా సీనియర్ నాయకులు చాట్రాతి ప్రసాద్, ఎస్టీ మోర్చా నాయకురాలు వంక కాంచనమాల, సీనియర్ నాయకులు కొండపల్లి



ప్రసాద్, గడ్డం మణు గు సత్యనారాయణ( దత్తుడు) కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, పులగం సుబ్బారెడ్డి, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అప్పుడు విశాఖ.. ఇప్పుడు మావిగన్..



### బ్రహ్మానందాన్ని తలపిస్తున్న జగన్: గంటా

ఉత్తరాంధ్ర ప్రతినిధి, ఏప్రిల్ 3యువతరం న్యూస్ : అధికారంలో ఉండగా విశాఖను రాజధానిగా ప్రకటించిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు మావిగన్ ను రాజధాని చేయాలని యు టర్న్ తీసుకుని విశాఖను వదిలేశారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని విషయంలో జగన్మోహన్ రెడ్డి మాటలు మారుస్తూ ఊసరవెల్లిని మించిపోయారని పేర్కొన్నారు. అమరావతి రాజధానిగా స్వాగతిస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్ 2019 లో అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ పరిపాలన రాజధాని అంటూ మాట మార్చారన్నారు. తాజాగా మచిలీపట్నం - విజయవాడ - గుంటూరు (మావిగన్) ను రాజధాని చేయాలని ప్రతిపాదించారంటే విశాఖ వద్దని పరోక్షంగా చెప్పినట్టేనని పేర్కొన్నారు. ఆల్ ఫూల్స్ డే ఏప్రిల్ 1వ తేదీన మావిగన్ ను రాజధాని చేయాలనడం ఆయన మానసిక స్థితిపై అనుమానం రేకెత్తిస్తోందన్నారు. సినీ నటుడు బ్రహ్మానందం సినిమాలు తగ్గించిన లోటును జగన్మోహన్ రెడ్డి తన కామెడీతో భర్తీ చేస్తున్నారని చెప్పారు. అమరావతి రాజధాని బిల్లు లోక్ సభ, రాజ్య సభలలో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఆమోదించగా.. వైసీపీ మాత్రమే వ్యతిరేకించి చరిత్రహీనంగా మారిందని తెలిపారు. అమరావతిపై మొదటినుంచి జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రాలకు అసలు రాజధానే అవసరం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. విశాఖ ఎయిర్ పోర్టు ఈగలు తోలుతుంటే భోగాపురంలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఎందుకని.. ఎర్ర బస్సు రాని భోగాపురానికి ఎయిర్ బస్సు ఎందుకని.. ప్రశ్నించిన జగన్ ఆ తర్వాత మాట మార్చి భోగాపురం ఎయిర్ పోర్టు రావడానికి కారణం తానేనని చెప్పుకోవడం ఆత్మవంచనగా వ్యాఖ్యానించారు. ఒరిస్సాలో లక్ష కోట్లతో స్టీల్ ప్లాంటు ఏర్పాటు చేసిన నిప్పాన్ అనకాపల్లి జిల్లాలో



ఎందుకు ప్రతిపాదిస్తుందని వెటకారంగా ప్రశ్నించిన జగన్.. ఆ ప్లాంట్ కు శంకుస్థాపన చేయడంతో దావోస్ లో మిట్టల్ తో మాట్లాడి స్టీల్ ప్లాంట్ తీసుకువచ్చింది తానేనని చెప్పుకోవడం దిగజారుడుతనమన్నారు. గూగుల్ డేటా సెంటర్ విషయంలోనూ క్రెడిట్ చోరీకి పాల్పడ్డారని చెప్పారు. కూటమి నాయకులు పంచకర్ల సందీప్, చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, పీవీ నరసింహం, శాఖారి శ్రీనివాస్, లొడగల అప్పారావు, కంటుభుక్త రామానాయుడు, కాళ్ల నగేష్ కుమార్, మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ నగరాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళడమే లక్ష్యం.

### జీవీఎంసీ ఆదాయ పరిపుష్టికి ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ ,జీవీఎంసీ ప్రత్యేక అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్.

### జీవీఎంసీ ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి సమీక్ష .








ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్ : విశాఖ నగరాన్ని ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలక్టరు ఎం. అభిషిక్త్ కిషోర్ అన్నారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం లో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర జీవీఎంసీ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా నూతన విశాఖ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి మొదటిసారి జీవీఎంసీ ప్రత్యేక అధికారి హోదాలో జీవీఎంసీ కి విచ్చేసిన జిల్లా కలెక్టర్ ,జీవీఎంసీ ప్రత్యేక అధికారికి జీవీఎంసీ కమిషనర్ తోపాటు అదనపు కమిషనర్లు ఇతర ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ విశాఖ నగరం పై అంతర్జాతీయ స్థాయిలో చర్చ జరుగుతుందని అందరి దృష్టి విశాఖ పై కేంద్రీకృతమవుతు న్నదని అందుకు మునిసిపల్ యంత్రాంగం అందుకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించి పనిచేయాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అమలవుతున్న అత్యుత్తమ ప్రాజెక్ట్ ను స్ఫూర్తి గా తీసుకొని విశాఖలో నూతన పనులు ప్రారంభించాలని సూచించారు. అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలు తెలుసుకొని ప్రజాప్రతినిదుల సూచనల మేరకు పనులు చేపట్టాలని కో రారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ పనులు చేపట్టాలన్నారు. జీవీఎంసీ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టేలా సిబ్బంది పనితీరు ఉండాలని పేర్కొన్నారు. వార్డు సెక్రటేరియట్ సిబ్బంది పై వస్తున్న ఆరోపణలను దృష్టిలో ఉంచుకుని వారిపై కటినంగా వ్యవహరించాలని అన్నారు. విశాఖను ప్రపంచంలోనే పరిశుభ్రమైన, నివాశయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరు అంకితభావంతో పనిచేయాలని కలక్టర్ పిలుపునిచ్చారు.అంతర్జాతీయ స్థాయికి నగర అభివృద్ధి దిశగా జీవీఎంసీ ఆదాయ పరిపుష్టికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తదుపరి జీవీఎంసీ కమిషనర్ జీవీఎంసీ విభాగాల వారీగా ఉన్నతాధికారుల పేర్లు , విధులు జీవీఎంసీ ప్రత్యేక అధికారికి పరిచయం చేశారు.తదుపరి ప్రత్యేక అధికారి విభాగాల వారీగా సమీక్షిస్తూ జీవీఎంసీ ఆదాయ వ్యయలపై వ్యయ పరిశీలకులు,, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకొని విశాఖ నగర అభివృద్ధి లక్ష్యంగా జిపిఎంసి ఆర్థిక పరిపుష్టికి అధికారులు కృషి చేయాలన్నారు. నగరాన్ని 7 స్టార్ రేటింగ్ కు తీసుకు వెళ్లడా నికి ,మొదటి ర్యాంక్ కు కోసం కృషి చేయాలని ,సాసా కార్యక్రమంలో ప్రభుత్వ తీమ్ ప్రకారం నెలంతా కార్యక్రమాలు నిర్వహించాలని, డ్రైనేజీ లలో మురుగు నిలువ లేకుండా చూడాలని, ప్రజలకు జారీచేసే బర్త్ , డెత్ సర్టిఫికేట్ విషయంలో సర్వీసులు పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేయాలని ,ఇలాంటివి ప్రజల డోర్ స్టెప్ వద్దకు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నం చేయాలన్నారు. నగరపాలక సంస్థ ఏర్పాటు చేసే వేసవి చలివెంద్రాలలో సియేస్ఆర్ ఫండ్స్ ద్వారా త్రాగునీటి తో పాటు మజ్జిక, ఓఆర్ఎస్ అందించడానికి కృషి చేయాలని అన్నారు.భోగాపురం ప్రారంభం నాటికి రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని, ఎక్కడైనా భూ సమస్య ఉంటె జాయింట్ కలక్టర్ తో చర్చించి పరిష్కరించాలన్నారు. తదుపరి ప్రజారోగ్యం పై సమీక్ష నిర్వహిస్తూ నగరంలో పారిశుధ్య నిర్వహణ, క్లాప్ వాహనాలు, పారిశుద్ధ్య కార్మికుల వివరాలు, వ్యర్థాల సేకరణ, తరలింపు, కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ లోని కంపోస్టు తయారీ, విద్యుత్ ప్లాంటు, బయోగ్యాస్ ప్లాంటు, రీసైకిల్ విధానం, తోపాటు వ్యర్థాల నిర్వహణ , మిద్దె తోటల తో పచ్చదనం అభివృద్ధి, ప్రజా మరుగుదొడ్లు, వెటర్నరీ విభాగం, మలేరియా విభాగం, స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం మొదలైనవి అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి ర్యాంకు లక్ష్యంగా అధికారులు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఇంజనీరింగ్ విభాగం పై సమీక్షిస్తూ నగరంలో రోడ్లు, కాలువలు, ఇతర పబ్లిక్ వర్క్స్ కు కేటాయించిన బడ్జెట్ వాటి వివరాల తో పాటు భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, పార్కులు, గ్రీన్ బెల్టులు, సెంటర్ మీడియన్ల , పచ్చదనం అభివృద్ధి,నిర్వహణ, పలు ఆధునిక సౌకర్యాలతో కూడిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్స్ , స్మార్ట్ సిటీ కార్పోరేషన్ ద్వారా నిర్వహిస్తున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ నిర్మాణం పురోగతి, భోగాపురం ఎయిర్ పోర్టుకు అనుసంధాన రోడ్లు పనుల పురోగతి, పలుచోట్ల చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులు, జీవీఎంసీ స్టేడియంలు, వీధి దీపాలు, తాగునీరు, మెకానికల్ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగం, టిడ్కో ఇల్లు నిర్మాణం, అన్న క్యాంటీన్లు నిర్వహణ, మొదలైనవి జీవీఎంసీ కమిషనర్ ప్రత్యేక అధికారికి వివరించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలు ఏర్పాటుకు తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. విశాఖపట్నం ఎంతో సువిశాలమైన అందమైన నగరమని , నగర ప్రజలు విశాఖ నగర అభివృద్ధికి ఎంతో సహకరిస్తారని తెలిపారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థరాష్ట్రంలోని పెద్ద కార్పొరేషన్ అని ప్రజలకు కావలసిన అన్ని సర్వీసులు సకాలంలో అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్. ఎస్ .వర్మ, పి.నలనయ్య, జాయింట్ డైరెక్టర్ అమృత్ విజయభారతి, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఏ .ప్రభాకర్ రావు, డిసిఆర్ శ్రీనివాసరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, ఇంచార్జ్ డిడిహెచ్ వాసుకి, వ్యయ పరిశీలకులు సి. వాసు దేవ రెడ్డి, ఇంచార్జ్ స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ ఎ రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, ప్రణాళిక అధికారులు, జోనల్ కమిషనర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తంలో షుగర్ వేగంగా పెరుగుతుందా అయితే వీటిని తినండి



రక్తంలో చక్కెర పెరుగుదల అనేది ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది మధుమేహం వంటి అనేక తీవ్రమైన వ్యాధులకు కారణమవుతుంది. మీ రక్తంలో చక్కెర వేగంగా పెరుగుతుంటే సరైన ఆహారపు అలవాట్లు (Foods For Diabetics), ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా దీనిని చాలా వరకు నియంత్రించవచ్చు.కొన్ని ఆహారాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. మీరు మీ బ్లడ్ షుగర్‌ని నియంత్రించుకోవాలనుకుంటే ఈ ఆర్టికల్ చదవాల్సిందే.పప్పులు- బీన్స్ పప్పులు- బీన్స్ లో ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఈ రెండు పోషకాలు రక్తంలో చక్కెరను నెమ్మదిగా పెంచడానికి అనుమతిస్తాయి. ఇది కాకుండా పప్పులు, బీన్స్ తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. అంటే అవి మీ రక్తంలో చక్కెర స్థాయిని అకస్మాత్తుగా పెరగనివ్వవు.పచ్చని ఆకు కూరలు పచ్చని ఆకు కూరల్లో విటమిన్లు, ఖనిజాలు, పీచు సమృద్ధిగా ఉంటాయి. ఈ కూరగాయలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. మీ శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి.విదేశీయులకు పిల్లల దత్తతపై చైనా సంచలన నిర్ణయంఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు అధికంగా ఉండే ఆహారం చేపలు, వాల్‌నట్‌లు, చియా గింజలు వంటి ఆహారాలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఈ కొవ్వు ఆమ్లాలు ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడంలో, రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి.ఫైబర్ అధికంగా ఉండే పండ్లు ఆపిల్, పియర్, బెర్రీస్ వంటి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఈ పండ్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఫైబర్ మీ శరీరం చక్కెరను నెమ్మదిగా గ్రహించడంలో సహాయపడుతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు.పెరుగుజి పెరుగులో ప్రోటీన్లు, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఈ రెండు పోషకాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా పెరుగులో ఉండే ప్రోబయోటిక్స్ మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడతాయి.

## ఎలక్ట్రిక్ సన్‌రూఫ్‌తో అదిరిపోతున్న కొత్త వేరియంట్





హ్యుందాయ్ మోటార్ ఇండియా తమ అప్‌డేట్ చేసిన 'వెన్యూ ఈప్లస్' వేరియంట్‌ను భారత మార్కెట్‌లో విడుదల చేసింది. దీని ధర రూ.8.23 ??లక్షలతో ప్రారంభమవుతుంది. కొత్త వేరియంట్ జోడింపుతో ఈ లైనప్‌లోమొత్తం వెన్యూ వేరియంట్‌ల సంఖ్య పదికి చేరింది.'వెన్యూ ఈప్లస్' మోడల్‌ను ఎలక్ట్రిక్ సన్‌రూఫ్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ ప్యానెల్, అడ్జస్టబుల్ ఫ్రంట్, రియర్ హెడ్‌రెస్ట్ వంటి సరికొత్త ఫీచర్లతో అప్‌డేట్ చేశారు. ఇక కార్ ఇంటీరియర్ విషయానికి వస్తే 60:40 స్ప్లిట్ వెనుక సీట్లు, వీటికి టూస్టెప్ రిక్లైన్ ఫంక్షన్ ఇచ్చారు. ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు ప్రయాణికులకు భద్రత కల్పిస్తాయి. డే అండ్ నైట్ అడ్జస్టబుల్ ఇన్‌సైడ్ రియర్ వ్యూ మిర్రర్, ప్యాసింజర్లు అందరికీ త్రీ-పాయింట్ సీట్ బెల్ట్, ఈఎస్‌సీ, హిల్ స్టార్ట్ అసిస్ట్ కంట్రోల్ వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి.ఇక ఇంజిన్ గురించి చెప్పుకోవాలంటే 'వెన్యూ ఈప్లస్' 1.2-లీటర్ ఎన్‌ఏ పెట్రోల్ ఇంజన్‌తో ఐదు-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో వస్తుంది. ఇంజిన్ కాన్ఫిగరేషన్ విషయానికి వస్తే.. 82 బీహెచ్‌పీ, 114 ఎన్ఎం గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. హ్యుందాయ్ వెన్యూలో ఇప్పటికే ఈ, ఎస్, ఎస్ ప్లస్, ఎస్ ఎగ్జిక్యూటివ్, ఎస్ ప్లస్, ఎస్ఎక్స్, నైట్ ఎడిషన్, ఎస్ఎక్స్ వేరియంట్లు ఉన్నాయి. కొత్త ఈప్లస్ మోడల్ కావాలంటే 'వెన్యూ ఈ' వేరియంట్‌పై రూ. 29,000 అదనంగా ఖర్చవుతుంది.

## ఇదెక్కడి అరాచకం బ్రో సామ్‌సంగ్ నుంచి
## బడ్జెట్ కిల్లర్ మార్కెట్ షేక్ అవ్వడం పక్కా




టెక్ దిగ్గజ కంపెనీ సామ్‌సంగ్ మార్కెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తోంది. వరుసగా గ్యాడ్జెట్లను తీసుకొస్తూ హాట్ టాపిక్‌గా మారుతుంది.కంపెనీ తాజాగా బడ్జెట్ ఫ్లాగ్‌షిప్ ఫోన్ త్వరలో మార్కెట్లో విడుదల చేయబోతోంది. ఫోన్ లాంచ్ చేయడానికి ముందు దాని రెండర్‌లు లీక్ అయ్యాయి. ఇవి ఫోన్ హై క్వాలిటీ గల రెండర్‌లు అని క్లెయిమ్ చేయబడుతోంది. దీని కారణంగా ఫోన్ కలర్ వేరియంట్‌లు కూడా అందుబాటులోకి వచ్చాయి. ఫోన్ నాలుగు కలర్ వేరియంట్‌లలో కనిపించింది. దీని పూర్తి వివరాలు తెలుసుకుందాం.లాంచ్‌కు ఎక్కువ సమయం మిగిలి ఉన్నట్లు కనిపించడం లేదు. ఫోన్‌పై పుకార్లు జోరందుకున్నాయి. ఫోన్ రెండర్‌లు లీక్ అయినట్లు ఆండ్రాయిడ్ హెడ్‌లైన్స్ పేర్కొంది. ఫోన్ డిజైన్, దాని కలర్ వేరియంట్‌లు కూడా వీటిలో స్పష్టంగా కనిపిస్తాయి. నివేదిక ప్రకారం ఫోన్ బ్లూ, గ్రాఫైట్, గ్రీన్, ఎల్లో కలర్స్‌లో లాంచ్ కానుంది.ఫోన్‌కు సంబంధించిన లీక్ అయిన రెండర్‌లను చూస్తే.. ఇది వలె అదే డిజైన్‌ను కలిగి ఉందని చెప్పవచ్చు. అది ఫోన్ వెనుక ప్యానెల్ డిజైన్ కావచ్చు, కెమెరా మాడ్యూల్ కావచ్చు లేదా పంచ్ హోల్ డిస్‌ప్లే కావచ్చు. అయితే, ఫ్రేమ్‌లో కొన్ని మార్పులు కనిపిస్తాయి. కొత్త ఫోన్‌లో ఫ్లాట్ డిజైన్ చూడవచ్చు.స్పెసిఫికేషన్ల గురించి మాట్లాడితే ఫోన్ 6.7 అంగుళాల ప్లస్ డిస్‌ప్లేతో రావచ్చు. ఇది 120 రిఫ్రెష్ రేట్, 1900 %అ‌ఊం% పీక్ బ్రైట్నెస్ కలిగి ఉంటుంది. దానిపై గొరిల్లా గ్లాస్ విక్టస్ం ప్రొటక్షణ్ చూడవచ్చు. ఈ ఫోన్ కంపెనీ తాజా ప్రాసెసర్ 2400 తేలికపాటి వెర్షన్‌తో రావచ్చు. ఇది వెనుకవైపు 50 మెగాపిక్సెల్ మెయిన్ కెమెరాను కలిగి ఉండవచ్చు. దానితో పాటు 12-మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ లెన్స్, 8 మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ ఉంటాయి. 3%శ% జూమ్ సామర్థ్యాన్ని టెలిఫోటో లెన్స్‌లో చూడవచ్చు. అలానే ఇందులో 25 వాట్ల వైర్డు ఫాస్ట్ ఛార్జింగ్, 15 వాట్ల వైర్‌లెస్ ఛార్జింగ్ ఫోన్‌లో చూడవచ్చు.

## మురళి మోహన్ కు షాక్
## జయభేరికి నోటీసులు ఇచ్చిన హైడ్రా




హైదరాబాద్ లోని ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువులు కబ్జాకు గురికాకుండా ఉండడానికి తెలంగాణ ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసింది. అనుకున్నట్లుగానే హైడ్రా హైదరాబాద్ లోని అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది.చెరువులను అక్రమించి కట్టిన కట్టడాలను కూల్చేస్తోంది. ఆక్రమణదారులు ఎవరైనా డొంట్ కేర్ అంటూ.. ముందుకెళ్తోంది. ఇప్పటికే 18 ఎకరాల భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించింది.మాదాపూర్ లో తుమ్మడికుంట చెరువు అక్రమించి కట్టిన ఎన్ కన్వెషన్ కొద్ది రోజుల క్రితం హైడ్రో కూల్చివేసింది. అలాగే దుర్గంచెరువు బఫర్ జోన్, ఎఫ్ టీఎల్ లో ఉన్న నిర్మాణాలకు నోటీసులు ఇచ్చింది. దీంతో హైడ్రాపై ప్రశంసలు కురుస్తున్నాయి. హైడ్రా ఇలానే ముందుకెళ్తే హైదరాబాద్ ను వరదల నుంచి కాపాడుకొవచ్చని నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు.తాజాగా హైడ్రా సిని నటుడు, నిర్మాత, మురళి మోహన్ కు చెందిన జయభేరి షాకిచ్చింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని రంగలాల్ కుంట చెరువు ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ లో నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని నోటీసులు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ భాగీరథమ్మ చెరువును పరిశీలించారు. నోటీసులపై జయభేరీ సంస్థ ఇంకా స్పందించలేదు. అయితే చాలా మంది అక్రమార్కులు చెరువులు కుంటలు కబ్జా చేశారు.ఆ తర్వాత జీహెచ్ఎంసీ, ఇరిగేషన్ అధికారులుక లంచాలు ఇచ్చి నిర్మాణాలకు అనుమతి తీసుకున్నారు. నిర్మాలు చేపట్టారు. ఇప్పుడు వారికి నోటీసులు ఇస్తే కోర్టు వెళ్తున్నారు. తమకు అధికారులే ఇళ్లు కట్టుకోవడానికి పర్మిషన్.

# పాకిస్తాన్ పంట పండింది..
# భారీగా పెట్రోలియం నిక్షేపాలు గుర్తింపు..

ఆర్థిక సంక్షోభంతో బాధపడుతున్న దాయాది దేశం పాకిస్తాన్ భారీ జాక్‌పాట్ కొట్టింది. పాక్ పంట పండింది. పాకిస్తాన్ ప్రాదేశిక జలాల్లో భారీగా పెట్రోలియం, సహజవాయువు నిక్షేపాలను గుర్తించారు.వీటి ద్వారా పాక్ తన తలరాతను మార్చుకునే అవకాశం ఏర్పడింది. చమురు, గ్యాస్ నిల్వలను కనుగొనేందుకు స్నేహపూర్వక దేశం సహకారంతో మూడేళ్ల సర్వే చేశామని డాన్ న్యూస్ టీవీకి శుక్రవారం సీనియర్ భద్రతా అధికారి చెప్పారు. నివేదికల ప్రకారం.. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద చమురు, సహజవాయువు నిక్షేపాలు ఉన్నట్లు తెలుస్తోంది. పెట్రోలియం, సమజవాయు నిక్షేపాలను గుర్తించేందుకు జియోగ్రాఫిక్ సర్వేకి పాకిస్తాన్ అనుమతించింది, పాక్ జలాల్లో విస్తారంగా ఉన్న నిల్వల గురించి సంబంధిత అధికారులు పాక్ ప్రభుత్వానికి తెలిపారు. "బ్లూ వాటర్ ఎకానమీ"గా పిలిచే ఈ నిక్షేపాల ద్వారా ప్రయోజనం పొందేందుకు అన్వేషణ, బిడ్డింగ్ ప్రతిపాదన కోసం సమీక్ష నిర్వహిస్తున్నామని, వీటిని వెలికితీయడానికి చాలా ఏళ్లు పట్టొచ్చని, బావులు తవ్వడం, చమురు, సహజవాయువుని వెలికి తీసే ప్రక్రియ దీర్ఘకాలి ప్రయత్నం కావచ్చని, దీనికి మరిన్ని పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి అవసరమని సదరు అధికారి వెల్లడించారు.తెలుగు ఇండియన్ ఐడల్ 3 కంటెస్టెంట్స్ కు పవన్ కల్యాణ్ ప్రశంసలు ఆయిల్ అండ్ గ్యాస్



రెగ్యులేటరీ అథారిటీ(ఓగ్రా) మాజీ అధికారి మహ్మద్ ఆరిఫ్ మాట్లాడుతూ.. నిల్వలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, అంచనాలను అందుకుంటాయనే గ్యారెంటీ ఇప్పుడు లేదని చెప్పారు. అన్వేషణకి 5 బిలియన్ డాలర్ల గణనీయమైన పెట్టుబడి అవసమరి, నిల్వలను వెలికి తీసేందుకు ఐదేళ్లు పట్టొచ్చని వివరించారు. నిల్వల పరిణామం, ఉత్పత్తి యొక్క పునరుద్ధరణ రేటు పాకిస్తాన్ ఇంధన అవసరాలను తీర్చగలవో లేదో నిర్ణయిస్తాయని చెప్పారు. గ్యాస్ నిల్వలు కనుగొనబడితే, ఎల్ఎన్‌పీ దిగుమతుల్ని భర్తీ చేయవచ్చు. చమురు నిల్వలు పాక్ ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించొచ్చని చెప్పారు. అయితే, నిల్వలను సరిగా విశ్లేషించి, అన్వేషన ప్రారంభించే వరకు ప్రస్తుత ఉత్సాహం చాలా వరకు ఊహాజనితమే అని ఆరిఫ్ హెచ్చరించారు.పాకిస్తాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న క్రమంలో ఈ ఆవిష్కరణ వెలుగులోకి వచ్చింది. 2022 భారీ వరదలు, వర్షాల తర్వాత పాకిస్తాన్ క్రమక్రమంగా ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. 2024లో కేవలం 1.7 శాతం వృద్ధి కలిగి ఉంటుందని ఆర్థిక సంస్థలు అంచనా వేశాయి. 2023 నాటికి మొత్తం విదేశీ రుణాలు 126 బిలియన్ డాలర్లకు పైగా ఉండటంతో దేశం అప్పుల పాలైంది. అధిక ద్రవ్యోల్బణం, క్షీణిస్తున్న విదేశీ నిల్వలు, పెరుగుతున్న ఆర్థిక ఒత్తిళ్లు పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచాయి.

# చరిత్ర సృష్టించిన ఓలీపోప్ 147 ఏళ్ల
# టెస్టు క్రికెట్ చరిత్రలో ఒకే ఒక్కడు సచిన్ వల్ల కాలేదు

ఇంగ్లాండ్ స్టార్ ఆటగాడు ఓలీపోప్ అరుదైన ఘనత సాధించాడు. శ్రీలంకతో ఓవల్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఈ ఘనత అందుకున్నాడు.ఇంగ్లాండ్ రెగ్యులర్ టెస్టు కెప్టెన్ బెన్‌స్టోక్స్ గాయపడడంతో ఈ మ్యాచ్‌కు అతడి స్థానంలో ఓలీపోప్ నాయకత్వ బాధ్యతలను అందుకున్నాడు. శతకంతో చెలరేగాడు. దీంతో ఇంగ్లాండ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. ఓలీపోప్ (103), హ్యారీ బ్రూక్ (8) క్రీజులో ఉన్నారు.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో ఇంగ్లాండ్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్ డేనియల్ లారెన్స్ (5) తక్కువ స్కోరుకే పెవిలియన్‌కు చేరుకున్నాడు. వన్‌డౌన్‌లో వచ్చిన ఓలీపోప్ మరో ఓపెనర్ బెన్ డకెట్ (79 బంతుల్లో 86 పరుగులు)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరు పోటాపోటీగా బౌండరీలు బాదుతూ లంక బౌలర్లపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా బెన్‌డకెట్ చూడముచ్చటి షాట్లు ఆడుతూ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.మీ క్రియేటివిటీకి హ్యాట్సాఫ్.. రోహిత్ శర్మకు టీ20 ప్రపంచకప్ అందజేస్తున్న గణపతి.శతకం దిశగా దూసుకువెలుతున్న బెన్‌డకెట్‌ను మిలన్ రత్నాయక్ ఔట్ చేయడంతో 140 పరుగల వద్ద ఇంగ్లాండ్ రెండో వికెట్ కోల్పోయింది. బెన్‌డకెట్-ఓలీపోప్ జోడీ 95 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. రూట్ (13) విఫలమైనా కూడా హ్యారీ బ్రూక్‌తో కలిసి పోప్ మరో వికెట్ పడకుండా రోజును ముగించాడు. ఈ క్రమంలో పోప్ 102 బంతుల్లో శతకాన్ని అందుకున్నాడు. టెస్టుల్లో ఇది అతడికి ఇది ఏడో సెంచరీ.ఈ క్రమంలో పోప్ ఓ




అరుదైన రికార్డును అందుకున్నాడు. పోప్ సాధించిన ఈ ఏడు శతకాలు కూడా వేర్వేరు జట్లపై సాధించడం విశేషం. రోహిత్ శర్మకు టీ20 ప్రపంచకప్ అందజేస్తున్న గణపతి.శ్రీలంకతో ఓవల్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఈ ఘనత అందుకున్నాడు.శతకం దిశగా దూసుకువెలుతున్న 147 టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలా ఓ ఆటగాడు తన మొదటి ఏడు సెంచరీలను ఏడు వేరువేరు ప్రత్యర్థులపై సాధించడం ఇదే తొలిసారి.బంగ్లాదేశ్‌తో సిరీస్‌కు ముందు.. జిమ్‌లో రోహిత్ శర్మ.. ఫోటోలు వైరల్.దక్షిణాఫ్రికా పై తొలి టెస్టు సెంచరీ చేసిన పోప్.. ఆ తరువాత న్యూజిలాండ్, పాకిస్తాన్, ఐర్లాండ్, భారత్, వెస్టిండీస్.

## మరోసారి గొప్పమనసు చాటుకున్న రియల్ హీరో
# సోనూసూద్.. తెలుగు రాష్ట్రాలకు భారీ విరాళం



తెలుగు రాష్ట్రాలు వరదలతో అతలాకుతలం అవుతుంది. భారీ వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. వరదల ప్రభావంతో ప్రజలు తినడానికి తిండి లేక..తాగేందుకు గుక్కెడు నీళ్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు.ఇలాంటి తరుణంలో తాము ఉన్నామంటూ సినీ సెలబ్రిటీలు వరద బాధితులకు అండగా ఉంటున్నారు. ఇప్పటికే సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు భారీగా విరాళాలు ప్రకటించారు. తాజాగా సినీ నటుడు సోనూ సూద్ తెలుగు రాష్ట్రాలకు రూ.5కోట్లు విరాళం ప్రకటించారు.తెలుగు రాష్ట్రాలకు సోనూసూద్ భారీ విరాళం కష్టంలో ఉన్నవారికి నేనున్నా అంటూ భరోసా ఇచ్చే వ్యక్తులలో సినీనటుడు సోనూసూద్ ఒకరు. కరోనా సమయంలో సోనూసూద్ చేసిన సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. అంతేకాదు సోనూసూద్ సేవలు ఎంతోమంది జీవితాలను తారుమారు చేసిన సంగతి తెలిసిందే. సోనూసూద్ చేసిన సేవా కార్యక్రమాలకు యావత్ భారతదేశం అంతా శభాష్ అంటూ పొగడ్తలతో ముంచెత్తింది. కోట్లాది రూపాయలు ప్రజలకు విరాళంగా ఇచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా తెలుగు రాష్ట్రాల్లో వరద బీభత్సంపై స్పందించారు. తెలుగు రాష్ట్రాలకు భారీ విరాళం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రానికి రూ.2.5 కోట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.2.5కోట్లు మొత్తం రూ.5కోట్లు విరాళంగా ప్రకటించారు.తాత్కాలిక షెల్టర్లను ఏర్పాటు చేసిన సోనూసూద్ వరదలతో తెలుగు రాష్ట్రాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి సోనూసూద్ చలించిపోయారు. ఈ క్రమంలో వరద బాధితులకు ఆహారం, తాగు నీరు, మెడికల్ కిట్స్ అందించిన సంగతి తెలిసిందే. అంతేకాదు నివాసం కోల్పోయిన వారికి తాత్కాలిక షెల్టర్లు సైతం ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోనూసూద్ ఛారిటీ ఫౌండేషన్‌కు సంబంధించిన బృందం వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకుని సేవలు అందిస్తున్నాయి. సాయం కావాలంటే తనను సంప్రదించాలని సోనూసూద్ ఒక వీడియోను సైతం విడుదల చేసిన సంగతి తెలిసిదే. ఈ వరద ప్రభావిత ప్రాంతాల్లో తమ బృందం అవిశ్రాంతంగా పని చేస్తోందని చెప్పుకొచ్చారు. ఈ విపత్కర సమయంలో ఇరు రాష్ట్రాల సీఎంలు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అద్భుతంగా పనిచేస్తోందని సోనా సూద్ కొనియాడారు. వరదల కారణంగా చాలామంది జీవనోపాధి కోల్పోయారని... ఈ క్లిష్ట సమయంలో తమ వంతుగా ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. సాయం కోసం supportus@soodcharityfoundation.orgను సంప్రదించాలని సోనూసూద్ కోరిన సంగతితెలిసిందే. సూచించారు.సోనూసూద్‌కు థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్ ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా, తన స్వచ్ఛంద సంస్థ ద్వారా బృందాలను పంపించి ఆహారం, మెడిసిన్ అందించేందుకు ముందుకొచ్చిన సోనూసూద్‌ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కష్టకాలంలో ప్రజలకు అండగా, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సహాయ కార్యక్రమాలకు మీ తోడ్పాటు బలాన్నిస్తుంది అని కొనియాడారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్టుకు నటుడు సోనూసూద్ స్పందించారు. ఆంధ్ర, తెలంగాణ ప్రజలు తన కుటుంబ సభ్యులని.. రెండు తెలుగు రాష్ట్రాలు తనకో రెండో ఇల్లని సోనూసూద్ వెల్లడించారు. వరద బాధితుల జీవితాలను సాధారణ స్థితికి తీసుకురావడం కోసం పవన్ కల్యాణ్ సారథ్యంలో పనిచేసేందుకు తాను సంసిద్ధమని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున చేస్తున్న సాయానికి సోనూసూద్ కృతజ్ఞతలు తెలియజేసిన సంగతి తెలిసిందే.

# వీటిని రోజూ తింటే.. మార్పు మీ ఊహకు కూడా అందదు..

ఈ ఫొటోలో కనిపిస్తున్న బొబ్బర్లు అంటారు. మనలో చాలా మందికి వీటి గురించి తెలిసే ఉంటుంది. సాయంత్రం పూట స్నాక్స్‌లాగా వీటిని తీసుకుంటుంటారు. బొబ్బర్లను ప్రతీ రోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.ఇందులోని ఎన్నో మంచి గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇంతకీ బొబ్బర్లు తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.బొబ్బర్లలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరంలో వైరస్ వ్యాప్తి చెందకుండా హానికర ట్యాక్సిన్లను నివారించడంలో బొబ్బర్లు ఉపయోగపడతాయి. పోషకాహార లోపం సమస్యను దూరం చేయడంలో బొబ్బర్లు కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ప్రతీరోజూ కొన్ని బొబ్బర్లను తీసుకోవాలని సూచిస్తున్నారు.బరువు తగ్గాలనుకుంటున్నారా.? అయితే సాయంత్రం ఆయిల్‌తో చేసిన స్నాక్స్ బదులుగా బొబ్బర్లు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో క్యాలరీలతోపాటు కొవ్వులు కూడా తక్కువగా ఉంటాయి. అలాగే ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తుంది.ఇక బొబ్బర్లలో ఉండే ఫైబర్ కంటెంట్ కారణంగా జీర్ణ సంబంధిత సమస్యలు దరిచేరవు. ముఖ్యంగా మలబద్ధకంతో బాధపడేవారికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయి.మధుమేహంతో బాధపడేవారికి కూడా ఇవి బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. ఇందులోని లో-గ్లైసిమిక్ ఇండెక్స్ చాలా



ఆరోగ్యకరం. ఇవి బ్లడ్ షుగర్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతాయి.రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంలో బొబ్బర్లు కీలకపాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఇందులోని మెగ్నీషియం, పొటాషియం గుండె సంబంధిత సమస్యలను దూరం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.బొబ్బర్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం కూడా మెరుగువుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని ప్రోటీన్ కంటెంట్ చర్మ రంధ్రాలు తెరుచుకొనేలా చేస్తుంది.

# 'కింగ్డమ్' మూవీ రివ్యూ




**నటీనటులు: విజయ్ దేవరకొండ- భాగ్యశ్రీ బోర్సే- సత్యదేవ్- వెంకిటేష్- బాబు రాజ్- అయ్యప్ప పి.శర్మ- రోహిణి- రాజ్ కుమార్ శర్మ తదితరులు**

**సంగీతం: అనిరుధ్**

**ఛాయాగ్రహణం: జోమోన్ జాన్- గిరీష్ గంగాధరన్**

**నిర్మాతలు: నాగవంశీ సాయి సౌజన్య**

**రచన దర్శకత్వం: గౌతమ్ తిన్ననూరి**

కెరీర్ ఆరంభంలో తక్కువ టైంలో పెద్ద పెద్ద హిట్లు కొట్టి.. ఆ తర్వాత గాడి తప్పిన హీరో విజయ్ దేవరకొండ. ఇప్పుడతను 'జెర్సీ'ఫేమ్ గౌతమ్ తిన్ననూరితో చేసిన కింగ్డమ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మరి ఈ సినిమా అంచనాలను అందకుండా? విజయ్ సక్సెస్ అందుకున్నాడా? తెలుసుకుందాం పదండి.

## కథ:

1991 ప్రాంతంలో సూరి (విజయ్ దేవరకొండ) హైదరాబాద్ లో పోలీస్ కానిస్టేబుల్ గా పని చేస్తుంటాడు. చిన్నతనంలోనే తండ్రిని చంపి పారిపోయిన తన అన్న శివ (సత్యదేవ్) కోసం అతను ఎదురు చూస్తుంటాడు. అలాంటి సమయంలో శివ శ్రీలంకలోని జాఫ్నాలో ఒక స్మగ్లింగ్ గ్యాంగ్ కి లీడర్ గా ఉన్నట్లు సూరికి తెలుస్తుంది. ఒక పోలీస్ అధికారి శివ గురించి ఈ విషయం చెప్పి అతడిని తిరిగి తీసుకురావడం కోసం జాఫ్నాకు సూరిని గూఢచారిగా పంపిస్తాడు. మరి జాఫ్నాకు వెళ్లిన సూరి.. శివను కనుక్కున్నాడా? తన అన్నను తిరిగి తెచ్చుకున్నాడా? అక్కడ అతడికి ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? వాటిని అతనెలా ఛేదించాడు? ఈ ప్రశ్నలన్నిటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

## కథనం- విశ్లేషణ:

విజయ్ దేవరకొండ చివరగా ఎప్పుడు నిఖార్సయిన హిట్టు కొట్టాడో తన అభిమానులు కూడా మరిచిపోయిన పరిస్థితి. అయినా తన కొత్త చిత్రం 'కింగ్డమ్'పై ప్రేక్షకుల్లో అమితాసక్తి కనిపించిందంటే అందుకు ప్రధాన కారణం.. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి. మళ్ళీ రావా.. జెర్సీ చిత్రాలతో తన స్థాయి వేరని చాటుకున్న ఈ యువ దర్శకుడు 'కింగ్డమ్'ప్రోమోలతో ప్రేక్షకులను ఆశల పల్లకిలో ఊరేగించాడు. గౌతమ్ అంటే భిన్నంగా ఏదో చేస్తాడని.. కొత్త అనుభూతి పంచుతాడనే భరోసాతో 'కింగ్డమ్'థియేటర్లలో అడుగు పెట్టారు. కానీ వారిని ఊరించి ఊరించి ఒకింత నిరాశకే గురి చేస్తాడు గౌతమ్. ఓవైపు తన వ ా ర ు ,ఓ చ ూ వి న్నా నే.. ఇంకోవైపు పాపులర్ 'ట్రెండు'ప్రభావంలో పడిపోయాడా అనిపిస్తుంది 'కింగ్డమ్'చూస్తున్నంతసేపు. ఈ ఊగిసలాటలో ఈ చిత్రం ప్రేక్షకులకు మిశ్రమానుభూతినే మిగులుస్తుంది. ఏదో గొప్పగా చూడబోతున్నామనే ఆశలు రేకెత్తించి.. చివరికి ఇంతేనా అనుకునేలా ఒకింత నిరాశకు గురి చేస్తోంది. 'కింగ్డమ్'బాలేదని అనలేం.. అదే సమయంలో బాగుందని ధీమాగానూ చెప్పలేని పరిస్థితి.నాగరిక సమాజానికి దూరంగా ఓ ప్రపంచం.. అందులో బానిస బతుకులు బతికే జనం.. దినదిన గండంగా గడుపుతున్న తమను కాపాడ్డానికి ఒకడొస్తాడని ఆ జనం ఎంతో కాలంగా ఎదురు చూస్తుంటే.. అక్కడికి అనామకుడిలా వచ్చి వారి రక్షకుడిగా మారే కథానాయకుడు.. ఇది ఎన్నో ఏళ్ల నుంచి నడుస్తున్న మాస్ హీరో కథల ఫార్ములా. నేపథ్యం విషయంలో బాగానే కసరత్తు చేసినప్పటికీ.. టేకింగ్ పరంగా తన ముద్రను చూపించినప్పటికీ.. కథను నడిపించడంలో గౌతమ్ తిన్ననూరి సైతం చివరికి ఈ సగటు ఫార్ములాలోనే పడిపోయాడు. 'యుగానికి ఒక్కడు'.. 'ఛత్రపతి'.. 'కేజీఎఫ్'లాంటి సినిమాలను మిక్సీలో కలిపి కొట్టినట్లుగా అనిపిస్తుంది ఈ సినిమా చూస్తుంటే. ఐతే ఈ కథలను ఎన్నిసార్లు తీసినా జనం చూస్తారు.. ఈలలు వేస్తారు.. ఉద్వేగంతో ఊగిపోతారు.. అది ఎప్పుడంటే బలమైన ఎమోషన్ కుదిరినపుడు. గౌతమ్ ఇలా ప్రేక్షకులను ఊపేయడానికి అన్నదమ్ముల ఎమోషన్ ను మార్గంగా ఎంచుకున్నాడు. ప్రాణంగా ప్రేమించే అన్న అనుకోకుండా తనను వదిలి వెళ్లిపోతే.. తన కోసం ఎన్నో ఏళ్ల తర్వాత వెతుక్కుంటూ వెళ్లే తమ్ముడి ఎమోషన్ మీద ఒక దశ వరకు దర్శకుడు ఆసక్తికరంగానే కథను నడిపించాడు.ఐతే ఈ అన్నదమ్ములిద్దరూ తిరిగి కలిసే వరకు బలంగా అనిపించే ఎమోషన్.. ఆ తర్వాత మాత్రం పలుచబడిపోయింది. అక్కడ్నుంచి సినిమాను ముందుకు నడిపించడానికి ఈ ఎమోషన్ పెద్దగా ఉపయోగపడలేదు. హీరోను యోధుడిని చేయడానికి బలవంతంగా చేసిన ప్రయత్నం కృత్రిమంగా అనిపించడం వల్ల.. పతాక ఘట్టాలను ఎంత భారీగా.. అదిరిపోయే ఎలివేషన్ తో తీసినప్పటికీ రావాల్సిన హై రాలేదు. ఐతే ఓవరాల్ గా అసంతృప్తిని మిగిల్చినా.. 'కింగ్డమ్'ఎక్కడా బోరింగ్ గా మాత్రం అనిపించదు. సినిమాలో హైలైట్ అని చెప్పుకోదగ్గ ఎపిసోడ్లు ఉన్నాయి. ముఖ్యంగా ప్రథమార్ధం సినిమాకు పెద్ద ప్లస్. ఈ కథను.. హీరో పాత్రను మొదలుపెట్టిన తీరు ఎంతో ఆసక్తి రేకెత్తిస్తుంది. కనిపించకుండా పోయిన తన అన్న కోసం హీరో స్పైగా మారే వైనం.. శ్రీలంకకు వెళ్లి తన అన్నను కలవడానికి చేసే ప్రయత్నం.. ఈ ఎపిసోడ్లన్నీ పకడ్బందీగా తెరకెక్కించాడు దర్శకుడు గౌతమ్. జాఫ్నాలో స్మగ్లింగ్ గ్యాంగ్స్.. అక్కడుండే తెలుగు తెగ.. ఆర్మీకి వీరికి మధ్య ఘర్షణ.. ఈ సెటప్ అంతా భారీగా.. క్యూరియాసిటీ పెంచేలా ఉంటుంది. హీరో అక్కడికి వెళ్లి తన అన్నతో కలిసి తన గ్యాంగులో ఒకడిగా మారడం.. తర్వాత నాయకుడిగా ఎదగడం.. ఈ క్రమంలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్లు ఇవన్నీ మంచి టెంపోతో సాగుతాయి. విరామ సమయానికి 'కింగ్డమ్'మంచి హై ఇస్తుంది.కానీ ద్వితీయార్ధం గురించి ఎంతో ఊహించుకుంటే.. అది మాత్రం నిరాశకు గురి చేస్తుంది. హీరో ఒక లక్ష్యంతో ఒక చోటికి వెళ్లినపుడు ఆ లక్ష్యమైనా నెరవేరాలి. లేదా అంతకుమించిన ఒక పెద్ద ప్రయోజనమైనా చేకూరాలి. ఐతే 'కింగ్డమ్'లో ఈ రెండూ జరక్కపోవడమే విడ్డూరంగా అనిపిస్తుంది. హీరో శ్రీలంకకు వెళ్లిన పని పూర్తి కాదు. పోనీ అంతకుమించిన పెద్ద కార్యం ఏదైనా పూర్తి చేస్తాడా అంటే అదీ లేదు. అక్కడి పరిస్థితులను ఇంకా కాంప్లికేట్ చేస్తాడు. జరగాల్సిన నష్టమంతా జరిగిపోయాక తమ కోసం ఒక రక్షకుడు వచ్చాడంటూ అతణ్ని అక్కడి జనం అతణ్ని కీర్తిస్తారు. దీంతో హీరో ఏ పర్పస్ తో అక్కడికి వెళ్లాడు.. ఏం సాధించాడు అని చూస్తే చివరికి పెద్దగా ఏమీ కనిపించదు. ప్రిక్లైమాక్సులో ఊచకోత ఎపిసోడ్లో మిశ్రమానుభూతిని కలిగిస్తుంది. తమ వ్యాపారానికి మూలమైన వాళ్లనే విలన్ నామరూపాల్లేకుండా చేయాలనుకోవడంలో లాజిక్ ఏంటో అర్థం కాదు. క్లైమాక్సులో వచ్చే యాక్షన్ ఎపిసోడ్ బాగున్నా.. అది అనేక ప్రశ్నలను రేకెత్తిస్తుంది. ఈ ప్రశ్నలకు సమాధానం సెకండ్ పార్టులో చూసుకోమన్నట్లుగా లీడ్ ఇచ్చి సినిమాను ఒక అసంతృప్తితోనే ముగించారు. ఓవరాల్ గా చెప్పాలంటే 'కింగ్డమ్'లో గొప్పగా ఏదో చేయడానికి ఒక ప్రయత్నం జరిగినా.. అది సంతృప్తికరంగా మాత్రం ముగియలేదు. ఒకసారి చూడ్డానికి ఢోకా లేని ఈ సినిమాపై ఎక్కువ అంచనాలను పెట్టుకోకపోవడం మంచిది.




## నటీనటులు:

పెర్ఫామెన్స్ పరంగా విజయ్ దేవరకొండకు 'కింగ్డమ్'కెరీర్లో ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ చిత్రాల్లో ఒకటవుతుంది. సూరి పాత్ర కోసం అతను ప్రాణం పెట్టేశాడు. ఆరంభం నుంచి చివరి వరకు ఒక ఇంటెన్సిటీతో సాగే పాత్రలో విజయ్ ఎంతో చక్కగా ఒదిగిపోయాడు. లుక్ పరంగానే కాక బాడీ లాంగ్వేజ్ లోనూ విజయ్ వైవిధ్యం చూపించాడు. అన్న కోసం తపించే తమ్ముడి పాత్రలో అతను భావోద్వేగాలను చక్కగా పలికించాడు. విజయ్ అన్నగా సత్యదేవ్ కూడా చాలా బాగా నటించాడు. అతనెంత మంచి పెర్ఫామర్ అన్నది మరోసారి ఈ సినిమాలో రుజువైంది. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే పాత్ర పరిధి మరీ తగ్గించేశారు. తన మీద సన్నివేశాలను, పాటను ఎడిటింగ్ లో తీసేసినట్లున్నారు. అందుకే ఆ క్యారెక్టర్ ఇంపాక్ట్ పెద్దగా కనిపించదు. కనిపించిన తక్కువ సన్నివేశాల్లో భాగ్యశ్రీ బాగానే అనిపించినా.. తనకి ఈ కథలో పెద్దగా ప్రాధాన్యం కనిపించదు. విలన్ పాత్రలో వెంకిటేష్ ఆకట్టుకున్నాడు. కేవలం కళ్లతో విలనీని పండించాడు. కానీ తన పాత్ర నుంచి ఇంకా ఎక్కువ ఆశిస్తాం. మరో మలయాళ నటుడు బాబు రాజ్.. అయ్యప్ప పి.శర్మ.. రాజ్ కుమార్ కసిరెడ్డి.. వీళ్లంతా సహాయ పాత్రల్లో ఆకట్టుకున్నారు. హీరోని స్పైగా మార్చే పాత్రలో చేసిన బాలీవుడ్ నటుడు కూడా ఓకే.

## సాంకేతిక వర్గం:

'కింగ్డమ్'కు సాంకేతికంగా అతి పెద్ద ఆకర్షణ అనిరుధే. తన నేపథ్య సంగీతం సినిమాను డ్రైవ్ చేయడంలో కీలక పాత్ర పోషించింది. ప్రతి సన్నివేశాన్నీ దాని స్థాయికి మించి పైకి లేపడానికి అనిరుధ్ ప్రయత్నించాడు. తన పాటలు కూడా సినిమాలో బాగానే కుదిరాయి. కానీ 'కింగ్డమ్'లో చార్ట్ బస్టర్ అనిపించే సాంగ్ అయితే ఏదీ లేకపోవడం మైనస్సే. జోమోన్ జాన్- గిరీష్ గంగాధరన్ కలిసి అందించిన ఛాయాగ్రహణం సినిమాలో మరో ఆకర్షణ. విజువల్స్ టాప్ నాచ్ అనిపిస్తాయి. ప్రతి సన్నివేశాన్నీ అందంగా తీర్చిదిద్దారు. సినిమాను చాలా రిచ్ గా తీశారు. పెద్ద హీరోల సినిమాల స్థాయిలో సితార సంస్థ ఖర్చు పెట్టింది. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ప్రయత్నాన్ని తక్కువ చేయలేం కానీ.. తన మీద పెట్టుకున్న అంచనాలను మాత్రం అందుకోలేకపోయాడు. కథ విషయంలో అతను చేసిన కసరత్తు తెరపై కనిపిస్తుంది. టేకింగ్ పరంగా అతను తన ముద్రను చూపించాడు. ఒక దశ వరకు కథాకథనాలను బాగానే నడిపించాడు. కానీ తర్వాత మాత్రం 'కేజీఎఫ్'తరహా సినిమాల ప్రభావానికి లోనై గాడి తప్పాడనిపిస్తుంది. డ్రామాను అనుకున్నంతగా రక్తికట్టించలేకపోయాడు.

**చివరగా: కింగ్డమ్.. ఓ మోస్తరు కిక్కు**


**రేటింగ్: 2.5/5**

## రిషభ్ శెట్టి.. కన్నడ కంటే తెలుగులోనే ఎక్కువ!




కాంతారా సినిమాతో కన్నడ హీరో రిషభ్ శెట్టి భారీ విజయం అందుకున్నాడు. ఈ సినిమాతో పాన్ఇండియా స్టార్ గా మారడమే కాకుండా, నేషనల్ అవార్డ్ కూడా సాధించాడు. ప్రస్తుతం కాంతారకు ముందు కథ ప్రీక్వెల్ తో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా అక్టోబర్ లో థియేటర్లలోకి రానుంది. కాంతారాతో పాన్ఇండియా స్టార్ గా మారిన రిషభ్ ఇప్పుడు తెలుగు, హిందీ ఇండస్ట్రీలపై దృష్టి పెట్టాడు.ఈ రెండు ఇండస్ట్రీల్లో నేరుగా ఒరిజినల్ లాంగ్వేజెస్ సినిమాలతో తెరంగేట్రం చేసేందుకు సిద్ధమయ్యాడు. తెలుగులో డైరెక్ట్ గా జై హనుమాన్ చేస్తున్నాడు. యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఇక హిందీలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వంటి దేశభక్తి, భక్తి ఇతివృత్తాల నేపథ్యంలో తెరకెక్కుతున్న సినిమాల్లో నటిస్తున్నాడు.అయితే కాంతారా ప్రీక్వెల్ తర్వాత ప్రస్తుతం రిషబ్ చేతిలో కన్నడ ప్రాజెక్ట్ లు ఏమీ లేవు. కొత్తగా ఏ కన్నడ సినిమాకు సంతకం చేయలేదు. కానీ ఇదే సమయంలో బాలీవుడ్, టాలీవుడ్ లో చిత్రాలకు పచ్చజెండా ఊపుతున్నాడు. దీన్ని బట్టి చూస్తే, రిషభ్ కన్నడ కంటే ఎక్కువగా తెలుగు, బాలీవుడ్ ఇండస్ట్రీలపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.ఇక క్రేజ్ పెరిగితే, రెమ్యూనరేషనూ పెరుగుతుంది కదా! దీనికి రిషభ్ ఏమాత్రం మినహాయింపు కాదు. అతను కూడా పారితోషికం భారీగా పెంచాడట. ఎంత భారీగా అంటే.. అతను కన్నడ సినిమాల కంటే తెలుగు సినిమాలకే అత్యధికంగా తీసుకునే అంత అన్నమాట. అయితే తెలుగులోనూ అతడిని డీసెంట్ మార్కెట్, ప్రేక్షకుల ఆదరణ ఉందని నమ్ముతున్న మేకర్స్ కూడా భారీగా ఇచ్చేందుకు వెనకాడడం లేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది.మరోవైపు, తెలుగు నిర్మాతలు కూడా పాన్ఇండియా రేంజ్ లో సినిమాలు నిర్మించేందుకే మొగ్గు చూపుతున్నారు. ఈ లెక్కన రిషభ్ కు కాంతారాతో దేశవ్యాప్తంగా ఫుల్ క్రేజ్ వచ్చింది. దీంతో వారు అతన్ని ప్రాజెక్ట్ కు ఒప్పించడానికి అత్యధిక పారితోషికం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారని పరిశ్రమలో వినిపిస్తున్న మాట.కాగా, కాంతారా ప్రీక్వెల్ సినిమా అక్టోబర్ 2 వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సినిమాకు రిషభ్ స్వయంగా దర్శకత్వం వహించాడు. ఇప్పటికే తొలి పార్ట్ హిట్ కావడంతో ఈ ప్రీక్వెల్ పై భారీ అంచనాలు ఉన్నాయి.

## సూర్యకి సూపర్ స్టార్ ఫ్యాన్స్ రిక్వెస్ట్, వార్నింగ్..!



కోలీవుడ్ సూపర్ స్టార్ విజయ్ పూర్తి స్థాయి రాజకీయాల్లో అడుగు పెట్టారు. ఇప్పటికే ఆయన రాజకీయ నాయకుడిగా మారి పోయాడు. సమయం ఉన్నప్పుడు 'జన నాయగన్' సినిమాను చేస్తున్నాడు. ఆ సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. ఈ ఏడాదిలోనే విడుదల చేయాలని భావించినప్పటికీ వచ్చే ఏడాదిలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. కనుక ఎన్నికల్లో మైలేజ్ కోసం విజయ్ నటిస్తున్న ఈ చివరి సినిమాను వచ్చే ఏడాది పొంగల్ రేసులో దించడం జరిగింది. జన నాయగన్ సినిమాను వచ్చే ఏడాది జనవరిలో విడుదల చేస్తామని ప్రకటించి చాలా నెలలు అవుతుంది. కనుక పెద్ద హీరోల సినిమాలు పొంగల్ రేసులో ఉండే అవకాశం లేదని చాలా మంది భావించారు. కానీ అనూహ్యంగా రెండు సినిమాలు పొంగల్ రేసులోకి విజయ్‌తో ఢీ కొట్టేందుకు దూక బోతున్నాయి.శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న 'పరాశక్తి' సినిమాను 2026 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. శివ కార్తికేయన్ ఒక మోస్తరు హీరో కనుక పెద్దగా ఇబ్బంది ఏం ఉండదు అనుకున్నారు. కానీ ఇప్పుడు తమిళ స్టార్ హీరో సూర్య నటించిన 'కరుప్పు' సినిమాను సైతం 2026 సంక్రాంతి రేసులో విడుదల చేయాలని నిర్ణయించారు. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముందట కరుప్పు సినిమాను ఈ ఏడాది చివర్లో విడుదల చేయాలని భావించారు. కానీ కొన్ని కారణాల వల్ల సినిమాను వచ్చే ఏడాదికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటన వచ్చింది. అంతే కాకుండా సినిమాను పొంగల్ కి విడుదల చేయాలని కూడా భావిస్తున్నారు.విజయ్ సినిమా జన నాయగన్ పొంగల్ రేసులో ఒంటరిగా ఉంటే ఖచ్చితంగా రికార్డ్ స్థాయి ఓపెనింగ్స్ ఉంటాయి. కానీ సినిమాకు పోటీ ఉంటే ఖచ్చితంగా థియేటర్ల సంఖ్య తగ్గుతుంది, పోటీ ఉంటే ఓపెనింగ్ కూడా తగ్గుతాయి. విజయ్ చివరి సినిమా కనుక సోలో రిలీజ్‌కి అంతా సహకరించాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. జన నాయగన్ సినిమాకు పోటీగా కరుప్పు సినిమా విడుదల కాబోతున్న నేపథ్యంలో సూపర్ స్టార్ ఫ్యాన్స్ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పరాశక్తి కారణంగానే విజయ్ సినిమాకు నష్టం ఉంటుంది అనుకుంటూ ఉంటే ఇప్పుడు కరుప్పు సినిమాతో సూర్య మరింత డ్యామేజ్ చేయబోతున్నాడు అంటూ కొందరు విశ్లేషిస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ విషయమై ప్రముఖంగా చర్చ జరుగుతోంది.

## కియరా బికినీ సోయగాలు మైండ్ బ్లాక్





అందాల ఆరబోతలో నేటితరం కథానాయికలు కొత్త ట్రెండ్ సృష్టిస్తున్నారు. బాలీవుడ్‌లో చాలామంది యువకథానాయికలు బికినీ షోలతో దుమ్ము రేపుతున్నారు. నటవారసురాళ్లుగా బరిలోకి దిగిన భామలు బికినీ బీచ్ సెలబ్రేషన్స్ తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. అయితే ఈతరంలో ఎవరికీ తీసిపోని అందం కియరా అద్వాణీ సొంతం. సాంప్రదాయ చీరకట్టు అయినా, డిజైనర్ లెహంగాల్లో అయినా, లేదా బికినీలు మోనోకినిల్లో అయినా కియరా దివ్యమైన రూపం కుర్రకారు హృదయాల్లో గిలిగింతలు పెడుతోంది.బాలీవుడ్‌లో ప్రముఖ నటగురువు వద్ద శిక్షణ తీసుకుని మరీ బరిలోకి దిగిన కియరా తొలిగా టాలీవుడ్ లో కథానాయికగా నిరూపించుకుని, అటుపై బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. ఇరు పరిశ్రమల్లోను కియరా క్రేజ్ ఉన్న కథానాయికగా ఎదిగింది. ఇంతలోనే స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను పెళ్లాడి ఫ్యామిలీ లైఫ్ ని కూడా బ్యాలెన్స్ చేస్తోంది. ఇటీవలే కియరా ఒక బిడ్డకు జన్మనిచ్చి మామ్ అయిన సంగతి తెలిసిందే.ఇదే సమయంలో కియరా నటించిన క్రేజీ చిత్రం వార్ 2 విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో హృతిక్ సరసన కియరా నటించింది. ఇందులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఓ కీలక పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. శంకర్ - చరణ్ కాంబినేషన్ లో వచ్చిన 'గేమ్ ఛేంజర్' తర్వాత కియరాకు ఇది మరో భారీ పాన్ ఇండియన్ చిత్రం. ఇందులో ఈ బ్యూటీ గ్లామరస్ రోల్ లో మెరుపులు మెరిపించనుంది. అంతేకాదు ఈ సినిమాలో ఆవన్ జావన్.. అంటూ సాగే పాటలో కియరా బికినీ సోయగాలు మతులు చెడగొట్టడం ఖాయమని గుసగుస వినిపిస్తోంది. ట్రైలర్ గ్లింప్స్ లో కియరా నియాన్ గ్రీన్ బికినీలో కొన్ని సెకన్ల పాటు గడగడ లాడించింది. తాజాగా ఈ పాట టీజర్ విడుదలైంది.'వార్ 2' మొదటి సింగిల్ త్వరలో విడుదల కానుంది. తాజాగా రిలీజైన టీజర్‌లో హృతిక్ రోషన్ కియారా అద్వానీల నడుమ రొమాన్స్ కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆవన్ జావన్ పాటను అర్జిత్ సింగ్ -నిఖితా గాంధీ పాడారు. ప్రీతమ్ సంగీతం అందించగా, అమితాబ్ భట్టాచార్య సాహిత్యం అందించారు. కొద్దిరోజుల క్రితం విడుదలైన ట్రైలర్‌లో హృతిక్, ఎన్టీఆర్ మధ్య భీకరమైన వార్ ని చూపిస్తూనే, ఒక ఛమక్కులాంటి యాక్షన్ సీక్వెన్స్ లో కియరా స్టంట్స్ ని కూడా చూపించారు. అందుకు విరుద్ధంగా ట్రైలర్ లోని ఒక సాంగ్ బిట్‌లో బికినీలో ఛమక్కున మెరిపించింది ఈ బ్యూటీ. వార్ 2 ఆగస్టు 14న థియేటర్లలో విడుదల కానుంది. హృతిక్ వర్సెస్ తారక్ వార్ ఎలా ఉండబోతోందో వీక్షించేందుకు ఫ్యాన్స్ ఎగ్జయిటింగ్‌గా వేచి చూస్తున్నారు.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.